సస్సవనం స్పన్దనాత్పురా. షష్ఠేఽష్టమే వా సీమన్తో మాస్యేతే జాతక
ర్మ చ, అహన్యేకాదశే నామ చతుర్థే మాసి నిష్క్రమః, షష్ఠేఽన్న
ప్రాశనం మాసి చూడా కార్యా యథాకులం" ఇత్యాది. అత్ర మితా
క్షరాకారో వ్యాచష్టే "బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రాశ్చత్వారో
వర్ణా వక్ష్యమాణలక్షణాస్తేషా మాద్యాస్త్రయో బ్రాహ్మణక్షత్రియ
వైశ్యా ద్విజాః ద్విర్జాయన్త ఇతి ద్విజాః, తేషాం ద్విజానాం వై ఏవ
న శూద్రస్య నిషేకాద్యా నిషేకో నామ గర్భాధానమాద్యో యా
సాం తాస్తథోక్తాః శ్మశానం పితృవనం తత్సంబన్ధికర్మాన్తే యాసాం తాః
క్రియా మన్త్రైర్భవన్తి. ఇదానీం తాః క్రియా అనుక్రామతి గర్భాధానమి

శి పకపోవుటవలనను సంస్కారములు నిషేకపూర్వకముగ శ్రీవైఖానస సూత్రమందు
మాత్రము స్పష్టముగ నుపదేశింపబడుటవలనను మీకును మాకునుగూడ సంస్కారము
లు నిషేకాదిగనుండజాలవు. అని యాపస్తంబాదు లనుచున్నారు. (నిషేకాద్యాః)
వారలకు (శ్రీవైఖానసులకు) నిషేకాదిశ్మశానాన్త సంస్కారములు మంత్రపూర్వకముగ
జెప్పబడినవి. ఋతుకాలమందు గర్భాధానము, పుంసవనము గర్భస్పందనమైన త
రువాత చేయునదని యాజ్ఞవల్క్యవచనము చెప్పిన ప్రత్యేకముగ నిషేకాది కర్మ

వల్క్యేన తేషామిత్యుక్తత్వాత్ "ముఖ్యే సంభవత్యముఖ్యాకల్ప
నాయోగా"దితి న్యాయేన ముఖ్యత్వేన శ్రీవైఖానససూత్రే విద్య
మానత్వాచ్చ ఇతరేషాం నిషేకాదిత్వం న సంభవతి.

త్యాది గర్భాధానమిత్యనుగతార్థం కర్మనామధేయం ఏవంవక్ష్యమాణా
న్యపి తద్గర్భాధానస్మృతౌ ఋతుకాలే వక్ష్యమాణలక్షణే" ఇత్యాది ఇదం
వ్యాఖ్యానం న సమంజసమితి దూషయన్ హేతూపన్యాసేన యుక్త
మర్థం ప్రతిపాద్య వైఖానసానామేవ నిషేకాదిక్రియావత్త్వం సమర్థయతి
"తేషామిత్యుక్తత్వా"దిత్యాదినా తేషామితి సర్వనామ్న ఉక్తపరామ
ర్శకస్య న్యాయ్యత్వేన తేషాం పూర్వోక్తానాం బ్రహ్మక్షత్రియవైశ్యా
నామిత్యర్థే సంగతేఽపి "ముఖ్యే సంభవ" ఇతీతి న్యాయసంచారేణ ప్రసి
ద్ధప్రధానపరామర్శకం సంగతతరం మన్యతే ఆచార్యః శ్రీవైఖానస
సూత్రే నిషేకాదీనాముపన్యాసో యాజ్ఞవల్క్యేన పరామృశ్యతే నిషే
కాద్యా ఇతి. వై ఇత్యనేన తేషామేవేత్యన్యయోగో వ్యవచ్ఛిద్యతే, అథే
తరేషాం గర్భాధానస్మృతావిత్యాదినా నిషేకరహితానాం గర్భాధా
నాదీనాం సంస్కారాణాం తత్ర పశ్చాత్స ఏవ విధత్త ఇతీతరేషాం సంస్కా
రక్రమోఽనుపన్యస్త ఇతి దోషః పరిహృతః, యద్యన్యథాయం శ్లోక
భాగో వ్యాఖ్యాయతే మహాననర్థస్స్యాత్. "గర్భాధానస్మృతౌ" వి
త్యుక్తే శ్రీవైఖానససూత్రే గర్భాధానకాలస్య గృహీతగర్భాయా వి
హితత్వాత్తస్య సంస్కారస్య ఋతుకాలికత్వాభావాచ్చ వైఖానససూత్ర
విరోధస్తదసంగ్రహశ్చ స్పష్టః. ఉక్తప్రకారేణ విషయభేదేన వ్యాఖ్యా
తేత్వయం దోషస్సుఖం పరిహ్రియతే, యతో "నిషేకాద్యా" ఇతి శ్లో
కార్థం శ్రీవైఖానససూత్రసంగ్రాహకం "గర్భాధాన"మిత్యాదిశ్లోకా
స్తదన్యసూత్రసంగ్రాహకా ఇతి, నిషేకగర్భాధానయోః పర్యాయత్వే

ధికారులు వైఖానసులేయని నిర్ణయించబడుటవలనను ముఖ్యార్థము సంభవించునప్పుడు
గౌణార్థముగ శబ్దమునన్వయింపచేయుట న్యాయ్యము గాదనే విధిచొప్పున శ్రీవైఖా
నససూత్రమందు సంస్కారములు నిషేకాదిగ జెప్పబడుటవలనను వైఖానసేతరులకు
నిషేకాదిత్వము సంభవింపదు. (అథోచ్యతే) గర్భాధానలక్షణముగాని ఆగర్భ

అథోచ్యతే. "గర్భాధానలక్షణస్యానుక్తం, విశిష్యకాలస్యాఽనుక్త ఇతి. తత్సర్వేషాం కారణభూతేన పరమాఽఽచార్యేణ విఖనసా ప్రణీతే వైఖానససూత్రే "అథగర్భహితగర్భాలింగాని శరీరాటోపస్సక్థిసీదనం ద్వేషో భర్తురరుచిరాహారే లాలాప్రకోపః ఖరతా స్పర్శనం యోనేరితి గర్భస్య దైవాఽనుబంధం జ్ఞాత్వాఽఽపూర్యమాణపక్షే పుణ్యాహ్నే శుభే నక్షత్రే" ఇత్యాదినా గర్భాధానలక్షణకాలయోరపి ప్రతిపాదితత్వాత్.

పక్షే గర్భాధానసంస్కారస్య గర్భిణీసంస్కారస్యాసంగ్రహేఽపి దోషః సర్వసూత్రసంగ్రాహోయం కథం చిదయం గ్రంథో విషయభేదేన ద్వేధా వ్యాఖ్యేయ ఏవేత్యుక్తం భవతి, (అథోచ్యతే) బోధాయనీయేషూక్తదోషద్వయం తత్రాపాద్యాశంక్య పరిహరతి 'శ్రీవైఖానససూత్రే' ఇత్యాదినా, ఖరతా వాచః స్పర్శనం యోనేరితి క్వాచిత్కః పాఠః. ప్రతిపాదితత్వాదితి గర్భాధాననిషేకయోర్భిన్నసంస్కారత్వం జ్ఞాయత ఇతి శేషః, (వేదే వైఖానసే) సర్వైర్యాదృశవిలక్షణ సంస్కారస్య సూత్రకారాన్తర సాహచర్యాత్తత్సూత్రైకకంఠ్యసంపాదనాయ లోపోఽర్థాన్తరబోధకత్వం వాస్త్విత్యాశంక్య పరిహరతి 'వేద' ఇతి వేదో వైఖానససూత్రం చ తుల్యబలం ప్రమాణం వేదః ఋగాదిః వైఖానససూత్రం, శ్రౌతస్మార్తభేదేన భిన్నం ద్వాత్రింశత్ప్రశ్నాత్మకం చాతుర్లక్షపరిమిత శ్రీవైఖానస భగవచ్ఛాస్త్రం చ త్రిప్రపంచనరూపం తత్ర సంగృహ్యతే. తాదృశవేదే వేదాన్తే చ గృహ్యాణి వైతాని కాని చ

ధానము చేయదగిన కాలవ్యవస్థగాని చెప్పబడలేదని ఆపస్తంబాదులు బోధాయనులపై చెప్పిన దోషమునకు పరిహారముగ సర్వజగత్కారణ భూతుడును పరమాచార్యుడును అగు శ్రీవిఖనస మహాముని చేయనుగ్రహింపబడిన శ్రీవైఖానస సూత్రమందు చెప్పబడిన గర్భాధాన స్వరూపకాలములను నిరూపించెదను గర్భమును ధరించిన గర్భిణియొక్క లక్షణములను చెప్పుచున్నాను శరీరాటోపము, సక్థిసీదనము, భర్తయందు ద్వేషము, ఆహారమునందు అయిష్టము లాలాప్రకోపము, యోనియందు ఖరస్పర్శము అను లక్షణములు గలిగిన గర్భమును దైవానుబంధముగ తెలిసికొని పూర్వపక్షమందు శుభమగు పురుషనక్షత్రమందు అను మొదలగు గ్రంథముచే గర్భాధానలక్షణము కాలము

"వేదే వైఖానసే సూత్రే యో ధర్మః పరికీర్తితః స ఏవాస్య ధర్మోఽనుష్ఠేయో నాఽత్ర కార్యా విచారణే"తి భృగుణోక్తత్వాత్ "అనుక్తమవిరుద్ధమన్యతో గ్రాహ్య"మితి న్యాయాదాచార్యత్వేన భారతాదిషు ప్రతిపాదితత్వాచ్చ అనుక్తాంశేషు వైఖానసోక్తప్రకారేణాఽస్మాభిః కర్తుం యుక్తమితి.

కర్మాణి దహారాద్యా బ్రహ్మవిద్యాశ్చ ఉక్తాః. వైఖానససూత్రే చ ప్రతిపాదితా ఉత్తమబ్రహ్మవిద్యా, భగవత్సమూర్తార్చనం ఇత్యుభయమవేదాన్తప్రవర్తకాచార్యపాదానాం శిష్టైరప్యపరిగ్రహీయత ఇత్యన్యత్రప్రపంచితః, వేదసాధర్మ్యాత్సర్వానుష్ఠేయత్వం భృగుణాఽనుశిష్యతే "యస్స్వశాఖాం పరిత్య"జ్యేత్యాదిప్రత్యవాయప్రసంగస్తూక్తపరిత్యాగే దోషమనుశాస్తి. తమేవార్థం న్యాయపంచారేణాహ "అనుక్త"మితి ఉక్తేష్వంశే ఉక్తాన్మష్టధర్మపరిగ్రహోఽపి శాస్త్రవిశేషాత్కేచిదనుమన్యన్తే. అవిశేషాత్సూత్రశాస్త్రానపేక్షయా ప్రవృత్తం పంచరాత్రం శాస్త్రమిత్యాపస్తంబాదయస్తచ్ఛాస్త్రం పరిగృహ్ణన్తి ఇత్యన్యదేతత్. విరోధగంధోఽప్యత్ర న శంక్య ఇత్యవిరుద్ధత్వం సుస్థం ఆచార్యత్వేనేతి, భారతాదిషు గ్రంథేష్వాచార్యత్వేన విఖనసో వైఖానసాశ్చ వ్యపదిశ్యన్త ఇతి తదనుసరణం న్యాయ్యం. ఆచార్యలక్షణం తు యాజ్ఞవల్క్యేనోక్తం. "స గురుర్యః క్రియాః కృత్వా వేదమస్మై ప్రయచ్ఛతి ఉపనీయ దదద్వేదమాచార్యస్స ఉదాహృతః" ఇతి కిం చ "ఆచినోతి హి శాస్త్రార్థానాచారే స్థాపయత్యపి, స్వయమాచరతే యస్తు స ఆచార్య ఉ

చెప్పబడియున్నది వేదమందును, శ్రీవైఖానస సూత్రమందును యే ధర్మము చెప్పబడియున్నదో, అందరచేతను ఆ పరమధర్మమనుష్ఠింపదగియున్నది ఇందెంతయు సంశయింపజనదు అని భృగుమహర్షిచే చెప్పబడుటవలనను తమ శాఖాసూత్రముల యందు ప్రతిపాదింపబడనట్టియు తమ శాఖాసూత్రములకు విరుద్ధముగానట్టియు అవసరమైనట్టియు నంశమును ఇతరధర్మములనుండి గ్రహింపవలెను. అను సాధారణ న్యాయమువలనను వైఖానస ఋషియొక్క ఆచార్యత్వము ధర్మశాస్త్రత్వము భారతాదులయందు స్పష్టముగ చెప్పబడుటచే సర్వసంప్రతిపన్నమై యుండుటవలనను మనసూత్రములలో అనుక్తమైనవిషయములలో శ్రీవైఖానస సూత్రప్రకారమే మనము కర్మలనాచరించికొనదగు

భారతే:— "వైఖానసవిఖనసాచార్యే" త్యాది.

బోధాయనః:— "అథాఽతః పాకయజ్ఞానాం ప్రయశ్చిత్తిరిత్యారభ్య "వ్యాహృతీనాం ప్రయోగే అయథాకృతం యథావద్భవతీత్యాచార్యా బ్రువతే, తత్రాఽప్యుదాహరన్తి" ఇతి. ఏవమేవ "చతుర్థీప్రభృత్యాషోడశీముత్తరాముత్తరాం యుగ్మాముపైతి ప్రజానిశ్శ్రేయససమృతుగమనమిత్యాచార్యాః. సర్వాణ్యుపగమనాని మన్త్రవన్తి భవన్తీతి బోధాయనః, యచ్చా

దాహృతి" ఇత్యాచార్యశబ్దోఽన్యత్ర నిరుక్తః. అస్మాభిస్త్వాకస్తంబీయాద్యా ఉచ్యన్తే. బోధాయనేన కృతం వైఖానససూత్రసమాశ్రయణం ప్రపంచయతి "బోధాయన" ఇత్యాదినా వ్యాహృతీనామితి సర్వత్ర శ్రీవైఖానసే సూత్రే ప్రాయశ్చిత్తప్రకరణే వ్యాహృతయో మహావ్యాహృతయశ్చ పఠితా దృష్టవ్యాః తతో ఉదాహరన్తీతి వైదికం వచనముదాహరతి "భూశ్చర్యాచ, భువ ఇతి యజూంషి. సువరితి సామానీతి చతుర్థీప్రభృతితి ఋతౌ వ్రతో సంగమనం కరోతి, తతస్సా భార్యా గర్భమాధాయ పుత్రం జనయతి. పుత్రేణ పితరః ప్రీతా భవన్తి తేనైవ స్వర్గం గచ్ఛన్తి" ఇత్యాదినా ప్రజానిశ్శ్రేయసత్వం శ్రీసూత్రే (ప్ర ౬ ఖం ౨) స్పష్టముక్తం (అథాన్యాశీర్థయః) "పాకయజ్ఞయాజీ వైశ్వదేవహోమాన్తే గృహాగతం గురుం స్నాతకంచ ప్రత్యుద్గమ్యాభివన్ద్య ఆసనపాద్యాచమనాని ప్రదాయఘృతదధిక్షీరమిశ్రం మధుపర్కం చ దత్త్వా న్నాద్యైర్యథాశక్తి భోజయతి" (ప్ర ౭ ఖ ౪) ఇత్యాదినా ఉతిథిపూజాదికముక్తం (ఏతమగ్నిం) నిత్యం సాయంప్రాతరేవం జుహు

ను అనియు ఆపస్తంబాదులు చెప్పుచున్నారు. (భారతే) విఖనసుని ఆచార్యత్వము భారతమందు వైఖానస విఖనసాచార్య అనుపదములచే చెప్పబడినది. ఇట్లే (బోధాయనః) బోధాయనుడును అవలపాకయజ్ఞ సంస్థలకు ప్రాయశ్చిత్తమును చెప్పుచున్నాము అనియారంభించి వ్యాహృతుల ప్రయోగమందు పరిపూర్తియగుచున్నదని ఆచార్యులు చెప్పుచున్నారు, అనియు ఇట్లే నాల్గవదివసమారంభము జేసికొని పదునారవనాటి వరకు సరిదినములందు భార్యనుకూడవలెను. ఈకూటమివలన సంతానంబులు సంతానములకు ఆయురాదియాస్తిసంపత్తియు గలుగునని ఆచార్యులవారి మతమైయున్నది ఇట్లుపగమనములన్నియు మంత్రపూర్వకముగనే జేయవలయునని బోధాయ

దా, యచ్ఛ్రత్రానితి శాలీకి”రితి. “అథాఽస్యాఽతిథయో భవన్తి. గురోస్సమానవృత్తిర్వైఖానస స్స్నాతకో రాజా వా ధర్మయుక్తస్తేషామభ్యుత్థాయాఽసనం పాద్యమర్హణమర్ఘ్యం వా ప్రయుంజీత” “ఏతమగ్నిహోత్రం సాయముపక్రమం ప్రాతరపవర్గ మాచార్యా బ్రువతే తత్రోదాహరన్తి” “వైఖానసానాం న ద్రుహ్యే” దిత్యాదిభిరాపస్తంబాదినా మాచార్యేణ బోధాయనేన స్వశిష్యాన్ “ప్రత్యాచార్యా బ్రువతి” ఇతి వక్తుం యుక్తత్వాత్, మన్వాదీనాం శారీరసంస్కారవక్తృత్వాఽభా

యాద్యత్రో బ్రహ్మకత్వమిదమిజ్యమగ్నిహోత్రమేతిన్మాలా స్తదగ్నయ ఇతి బ్రహ్మవాదినో వదన్తి (౨ ౭) నిత్యం యజ్ఞైర్గృహ్యాభిర్వా హస్తేన అగ్నయే స్వాహా ప్రజాపతయే స్వాహేతి సాయమాహుతీ సూర్యాయ స్వాహా ప్రజాపతయే స్వాహేతి ప్రాతరాహుతీ జుహుయాత్” (౩ ౬) ఇతి “నిత్యం సాయం ప్రాతః పత్నీ వా భూతేభ్యో బలిం హరేత్ (౩. ౭) ఇతి చ సాయం ప్రక్రమాదిబోధితం, వైఖానసానాం న ద్రుహ్యేదితి అయం తత్ర గ్రంథః “వైఖానసానాం విహితా దశ దీక్షాః, యస్స్వశాస్త్రమభ్యుపేత్య దండం చ మౌనం చాప్రమాదం చ వైఖానసాస్సర్వదా నిరాహారాశ్చేతి, శాస్త్రపరిగ్రహస్త్వేషాం బ్రహ్మవైఖానసానాం, న ద్రుహ్యేద్భిక్షుకాన్ హింసితాంస్తాపసో భవేత్ వన ప్రతిష్ఠస్సృష్ట క్షీరచర్మజలప్రియః.” ఇత్యాది ఏత

నుడచుచున్నాను. ఆది సంగమమునంగును బుతుసంగమనము నందును మాత్రమేనని శాలీకిమహర్షి చెప్పుచున్నాడు అనియు అవలగృహస్థునకు అతిథిసత్కారమును చెప్పుచున్నాను అతిథులెవ్వరనిన తనగురునితో సమానముగ గౌరవమునీయదగిన వారు వైఖానసులు స్నాతకుడు, ధర్మయుక్తుడగు రాజు ననువారలు అతిథులై యున్నారు. వారలు సంప్రాప్తించినపుడు ఆసనమందుండి యభ్యుత్థానముచేసి ఆసనము, పాద్యము, అర్హణము, అర్ఘ్యము మొదలగు సత్కారములజేసి పుచ్చునది. అనియు ఈయగ్నిహోత్రమును సాయంకాల మందారంభింప బడునది యుప్రాతః కాలమందు ముగింపబడునదనియు ఆచార్యులనుచున్నారు అనియు ఇక్కడ ధర్మశాస్త్రవచనములనుదహరించుచున్నారు వైఖానసులయొడ ద్రోహచింతనము సేయకూడదు అనియు యీమొదలగు వాక్యములచే అపస్తంబాది సూత్రకర్తలకాచార్యుడగు బోధాయనునిచే తనశిష్యు

త్వాత్, బోధాయనేన ప్రతిపాదితస్య వైఖానససూత్రే విద్య
మానత్వాద్గురోస్సమానవృత్తి వైఖానస ఇతి బోధాయనేనో
క్తత్వాత్ విఖనసాచా"ర్యేతి భారతేప్రతిపాదితత్వాత్సర్వేషాం
కారణభూతేన విఖనసా ప్రణీతత్వాచ్చ తత్సూత్రోక్తప్రకారేణ
కరణం యుక్తమేవ.

మర్థమేవ శ్రీసూత్రమాహ "వాన ప్రస్థో నిత్యస్వాధ్యాయీ ఋతే ధ్మా
దీనగ్నీర్ధం" (౧౦. ౫) ఇత్యాది ఆచార్యా బ్రువత ఇతి. ఆచార్యాబ్రు
వత ఇత్యాచార్యశబ్దేన వైఖానసం వక్తుం యుక్తత్వాదితి యోజనా
వక్తుమయుక్తత్వాదితి క్వాచిత్కః పాఠః తస్య పాఠస్య సాధుత్వే ఆ
చార్యా బ్రువత ఇతి స్వవిషయేఽన్యో వా వక్తుమయుక్తత్వాదితి
యోజ్యం (మన్వాదీనాం) వను మన్వాదీనాం ధర్మశాస్త్రప్రవక్తృ
త్వాదాచార్యశబ్దేన తే గృహ్యన్తా మిత్యత ఆహ మన్వాదీనా
మితి- మన్వాదయో హి న శ్రౌతస్మార్తకల్పసూత్రవక్తారః. తే కల్ప
సూత్రకారాణాం వర్గే న పఠ్యన్తే. తథా తద్గ్రంథాశ్చ న కల్ప
సూత్రత్వేన పరిగణ్యన్త ఇత్యర్థః, తథా మనుమేకాగ్రమాసీనమభి
గమ్యమహర్షయః ప్రతిపూజ్య యథాన్యాయమిదం వచనమ
బ్రువన్, భగవన్ సర్వధర్మాణాం యథావదనుపూర్వశః అంతర
ప్రభవానాం చ ధర్మాన్నో వక్తుమర్హసీ"తి మహర్షీణాం ప్రశ్నస్త
దానుగుణ్యేనోత్తరం చ మనునా ప్రోక్తమితి తస్య శారీరసంస్కార
బోధనాయ ప్రవృత్తత్వం న సిద్ధ్యతి. కల్పసూత్రవక్తా హి.

లనుద్దేశించి యుపదేశించిన బోధాయనసూత్రమందు ఆచార్యులు చెప్పుచున్నారని ఆ
చార్యశబ్దముచే విఖనస ఋషినుద్దేశించుట యగు ననుట యుక్తమైయున్నది. మన్వా
దులు శారీరసంస్కారములను జెప్పినయాచార్యులు కాకుండుటచే నిచ్చటిబోధాయనుని
ఆచార్యశబ్దము మన్వాదులను సంగ్రహించుట కవకాశము లేదు. వైఖానసుడు గురుని
తోతుల్యుడు అనగా విఖనసఋషి తనకుగురువగుటచే విఖనస సూత్రానుష్ఠాతలగు వై
ఖానసులును గురుసమానులని బోధాయనుడు చెప్పుచున్నాడు విఖనసునకాచార్యశబ్ద

౪౯౧. శ్రీనివాస దీక్షితీయే శ్రౌతే, తాత్పర్య చింతామణౌ.

కిం చ, అరణ్యాదిపాత్రలక్షణమపి తత్రైవ ప్రతిపాదితం.

బోధాయనస్య సూత్రస్యాకరం కల్పసూత్రమేవ గృ… సముచితం (బో
ధాయనేన ప్రతిపాదితస్య) ఆచార్యా బ్రువత ఇతి …
తేఽన్యత్ర చ తాదృశధర్మాస్సర్వే విఖనసూత్రే …
క్తమేవ) "అనుక్తమన్యతో గ్రాహ్య"మితి న్యాయ…
ర్యాధర్మాణామితరైరనుష్ఠానస్య గ్రాహ్యత్వౌచిత్యబోధన…
ర్భాణతుభిస్తస్మిహిమానమేన వ్యావృత్తేతి భావః- …
క్తా ఏవ న సముచ్ఛిత్తాః. (కిం చ)అస్య సూత్రస్య పర…
త్వాదన్యేషాం సూత్రాణాముపజీవకత్వేఽసిద్ధేపి కుత్ర …దుప…
త్యాశంక్య "అనుక్త"న్యాయసంచారాయ ప్రదర్శయత్యరణ్యాది …
రణ్యాదిపాత్రలక్షణం శ్రౌతసూత్రే ఉక్తం (అన్యేప్యాహుః) …
గర్భాధానయోః పర్యాయత్వోక్త్యా ప్రత్యయాదినోప…గమ…
చ విశదయతి-"గర్భాధానశబ్ద"స్యేత్యాదినా. న త్వితరస్యేతి …
ప్రవిష్టస్య బహుశో బహిస్త్యాగః కదాచిదేవ గర్భగోలే ప్రవే…
మ్యాతి; గర్భగోలమితి గర్భధారణయోగ్యః కోశవిశేష ఉచ్యతే.
యోనిస్తు రేతస్సాధారస్యసంపాదకస్త్రగ్రహణత్వాగ్ వ్యాపారి…

—మను జేర్చి భారతము ప్రయోగించియున్నది సమస్తసూత్రకారులకు కారణభూతుడగు
…ఖనసునిచే జెప్పబడినసూత్రమె అష్టాదశసంస్కారములను నిషేకాదిగ నుపదేశించు
టయు ఆసూత్రోక్తప్రకారముగ నితరులు కర్మల నాచరించికొనదగునవియు చెప్పుట
మిక్కిలి సంగతమై యున్నది. మరియు అగ్నిహోత్రమును మథించెడి అరణ్యాది
యజ్ఞపాత్రముల లక్షణముగూడ శ్రౌతసూత్రమందే చెప్పబడియున్నది. (అన్యేప్యాహుః)
నిషేకాదిసంస్కారములు మాకును కలవు. మీకును మాకును నిషేకాదిత్వము సమానము
గర్భాధానశబ్దముయొక్క అర్థమును విచారించిచూచినచో యోనియందు ఇంద్రియము
ప్రవేశించుచు అదిగర్భమై జరాయుచే ఆవృతమగుచున్నది. అనువృత్తివలన గర్భగో
ళమందు ప్రవేశించెడి. ఇంద్రియమునకే గర్భమను నామంబును దానికంటె వేరుగ గ

అన్యేఽప్యాహుః:— "అస్మాకమపి సమాన"మితి తదప్య
సత్ గర్భాధానశబ్దస్యార్థే విచార్యమాణే "యోనిం ప్రవిశ
దింద్రియం గర్భో జరాయుణాఽవృత" ఇతి. గర్భగోళే ప్రవిష్ట
స్య రేతస ఏవ గర్భశబ్దవాచ్యత్వం నత్వేకస్య- తథా:—
"ఆసించతు ప్రజాపతిర్ధాతా గర్భం దధాతు తే" ఇతి నిషేక
క్రియాన్తర్భావిత్వాత్ ప్రత్యార్తవం కర్తవ్యయోగ్యతాఽ

శేషః. ఆసించతు, "విష్ణుర్యోనిం కల్పయతు త్వష్టా రూపాణి పింశతు. ఆసించతు ప్రజాపతిర్ధాతా గర్భం దధాతు తే" ఇతి మన్త్రైః అ... "విష్ణుః, తవ యోనిం కల్పయతు, గర్భాధానయోగ్యం కరోతు ప్రజాపతిస్తు పూర్ణమాసిన్యాం తత్ర రేత ఆసించతు. తత్ర సిక్తం రేతో ధాతా ఆదిత్యానామన్యతమః ప్రజాపతిరేవ వా గర్భం దధాతు గర్భరూపేణ పరిణమయతు" ఇతి. నిషేకక్రియాయాము గర్భావస్తు నిషేకక్రియానిష్పాద్యత్వాన్న గచ్ఛతే. నిషేకక్రియాన్తర్భావిత్వాద్గర్భాధానస్యేతి శేషః. అయమేకో హేతుః ప్రత్యార్తవం హి గర్భాధానం న క్రియతే ఇతి ప్రత్యక్షవిరోధః- నిషేకస్తు ప్రత్యార్తవం క్రియతే, అకరణే చ దోషస్స్మృతిషు విధీయమానో దృశ్యతే. యోగ్యతాసంభవాదితి ప్రశస్తాకారవిరహితే వా రే నిషేకస్యేతి యోజ్యం. అయమన్యో హేతుః, అప్రవృత్తరేతస ఇత్యత్ర గర్భగోల ఇతి పూర్వేణ

ర్భశబ్దవాచ్యమగు వస్తువులేదనుటవలనను ప్రజాపతి రేతస్సేకము చేయుగాక ధా- గర్భమును ధరింపచేయునుగాక, అను శ్రుతివలన గర్భాధానము అనగా గర్భధారణము నిషేకసంస్కారమందంతర్భూతమే అయియుండుటవలనను ప్రత్యార్తవమును ఇట్టి గర్భాధానము చేయుట అసంభవమగుటవలనను గర్భగోళమందు ప్రవేశిం- ని రేతస్సునకు స్రావదోషము సంభవింపకూడుటవలనను శ్రుతిస్మృత్యాది శాస్త్రవిధమువలనను ప్రత్యక్షవిరోధమువలనను గూడ నిషేకమే గర్భాధానమని చెప్పట క్కిలి అయుక్తమైయున్నది. (నిషేకాది) వైఖానససూత్రమందలి సంస్కారము

సంభవా దధృత రేతసస్స్రావదోషప్రసంగాచ్ఛ్రుతిస్మృతివిరోధాత్ప్రత్యక్షవిరోధాచ్చ నిషేక ఏవ గర్భాధానమితి వక్తుమయుక్తం.

నిషేకాదిర్వా అస్తు కో విశేషః? ఇతి చేత్ నిషేకాది క్రియావతామేవ శ్రోత్రియత్వం ధర్మశాస్త్రాఽధికారిత్వం బ్రహ్మశరీరత్వం చ బోధాయనాదిభిరుక్తం. (తథా హి:—)

"నిషేకే గర్భసంస్కారే జాతకర్మక్రియాసు చ విధివత్సంస్కృతా మంత్రైశ్చీర్ణా వ్రతస్నాపనాత్ శ్రోత్రియా ఇతి.

ధ్యాక్రియతే. గర్భాతో ధృతం రేతస్స్రవతీత్యయమన్యో హేతుః ఏవం విధేన శ్రుతిస్మృత్యోర్విరోధః ప్రత్యక్షవిరోధశ్చ నిరూపితః. ఉక్తైర్హేతుభిర్వైఖానససూత్రోక్తధర్మాణామప్రత్యాఖ్యేయత్వం సిద్ధమితి. (నిషేకాదిత్వా) సంస్కారాణి షేకాద్యా ఇత్యేవాస్తు, కిం తేన ప్రాప్తమితి. వైలక్షణ్యం శంకతే "షేకాదిర్వేతి బ్రాహ్మణం క్రియతే తయురితి

నిషేకాదిగనే జెప్పబడినవి ఇట్లు నిషేకాది సంస్కారములు గల వారలకే ధర్మశాస్త్రములం దధికారముండుటను వారలకే బ్రహ్మశరీరము గలుగుటను వారలకే శ్రోత్రియత్వమును] బోధాయనాది మహర్షులచే జెప్పబడి యున్నవి, అది యెట్లనిన:— (నిషేకే గర్భే) గర్భధారణమునకై జేయబడెడి నిషేకసంస్కారము, జాతకర్మాది సంస్కారములు వీట్లయందు విధిపూర్వకముగ సంస్కరింపబడి ప్రాజాపత్యాది వ్రతములచే సంస్కరింపబడి వేదాధ్యయనమును జేసినట్టివారలు శ్రోత్రియులనదగుదు మన్నారు. వ్రతములను క్రమముగ బూర్తిచేసి యథాశాస్త్రముగ వివాహము జేసికొని మంత్రపూర్వకముగ జతుర్థీవాసాంతమందు, జెప్పబడిన నిషేకసంస్కారము వలన నా దంపతులు సంస్కరింపబడి వధువు గర్భమును ధరించుచున్నది, నిషేకాదిశ్మశానాంతము జెప్పబడినకర్మలు బ్రాహ్మణాశ్రితములై యున్నవి. అని చెప్పబడియున్నది (యాజ్ఞవల్క్యః) బ్రాహ్మణులలో నుత్తములగు వైఖానసులకు నిషేకాదిశ్మశానాంతములగు కర్మలు మంత్రపూర్వకముగ జేయబడుచున్నవి, ఋతుకాలమందు గర్భాధాన

విజ్ఞేయా స్త్వఖాపారాశ్చ యే ద్విజాః విధివద్గృహ్యతే పాణి ర్మృతౌ చీర్ణవ్రతా పుత్రా మంత్రవత్సంప్రయోగతే తౌ (బ్రాహ్మణ్యాం? గర్భమదధుః, నిషేకాద్యాశ్మశానాన్తాః స్వశాఖీయా బ్రాహ్మణా ఉదీరితాః" ఇతి.

యాజ్ఞవల్క్యః:—"నిషేకాదిశ్మశానాన్తాస్తేషాం వై మంత్రతః క్రియాః గర్భాధానమృతౌ పుంసవనం స్పందనాత్పురా" ఇతి (బహిరితి).

మనుః:— "నిషేకాదిశ్మశానాన్తో మన్త్రైర్యస్యోదితో విధిః, తస్య శాస్త్రేఽధికారోఽస్మిన్ జ్ఞేయో నాఽన్యస్య కస్యచిత్" ఇతి. (అత్ర) యస్య— తస్య— కస్య— చిత్" ఇత్యాదిశబ్దానాం వైయర్థ్యప్రసంగాత్ "సర్వేషాం నిషేకాదిత్వం సమాన"మితి వక్తుమయుక్తం.

"చిత్రకర్మ యథానేకై రంగైరున్మీల్యతే శనైః, బ్రాహ్మణ్యమపి తద్వత్స్యాత్సంస్కారైర్విధిపూర్వకైః""గార్భైర్హోమైర్జాతకర్మచౌ

ము గర్భస్పందనమునకు పూర్వము పుంసవనము నను నీకర్మలు చేయబడుచున్నవి అనియు (మనుః) నిషేకాదిశ్మశానాన్తమగు విధియే బ్రాహ్మణులకు మంత్రపూర్వకముగ కల్పసూత్రమందుపదేశింప బడినదో వారలకు మాత్రమే యీధర్మశాస్త్రమందు ప్రవచనాధ్యాపనములందధికారముగలిగియున్నది. తక్కుంగల వారలకిందధికారమెంత మాత్రము లేదు అనియు చెప్పబడినది, ఈశ్లోకమందు యే బ్రాహ్మణులకు (యస్య [illegible] అలకు (తస్య) తక్కుంగల వారలకు (కస్యచిత్) అనుపదముల [illegible] హ్మణులందరకు నిషేకాదిత్వము సమానమని చెప్పుట న్యాయ్యము కాదు. అట్లు చెప్పుచో పైపదముల ప్రయోగస్వారస్యము చెడిపోవుచున్నది. కావున నిషేకసంస్కారము వైఖానసులకు మాత్రము విలక్షణముగ నంగీకరింప దగియున్నది. (ఆశ్వమేధికే)

ఆశ్వమేధికే భగవాన్:— "వైదికైః కర్మభిః పుణ్యైర్నిషే-కాదిర్ద్విజన్మనాం, కార్యశ్శరీరసంస్కారః పావనః ప్రేత్య చేహ చ, గార్భైర్హోమైర్జాతకర్మ నామ చౌలోపనాయనైః స్వాధ్యాయైశ్చ తపోభిశ్చ వివాహస్నాతవ్రతైః, మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః" ఇతి. ఏవమన్యత్రాఽపి ద్రష్టవ్యం.

బోధాయనేన:— "యతో ఏతద్ధుతమిత్యా"దినా సూత్రేణ వివాహపూర్వకత్వేనోక్తం.

ఆపస్తంబేన:— "అథ కర్మాణ్యాచారాద్యాని గృహ్యన్తే" ఇత్యారభ్య ఉపనయనం వ్యాఖ్యాస్యామ" ఇతి.

మౌంజీనిబంధనైః బైజికం గార్భికం చైనో ద్విజానామపమృజ్యతే ఇతి దోషశాన్తిద్వారా బ్రహ్మప్రాప్తియోగ్యత్వమిత్యర్థః. (బోధాయనేన;

బ్రాహ్మణులకు వేదోక్తముగ సంస్కారములచేత నిషేకమాదిగ శరీరసంస్కారము చేయదగియున్నది. ఇట్టి సంస్కారము ఇహపరములకు పావనమైయున్నది. గర్భాధానమందలిచేయబడునిషేకాది సంస్కారములు జాతకర్మ, నామకరణము, చౌళము, ఉపనయనము, స్వాధ్యాయము తపంబులు వివాహము గృహస్థధర్మములననుష్ఠించుట, మహాయజ్ఞములు యజ్ఞములు వీనినాచరించుట యనునీకర్మలచేత నీతనువు బ్రహ్మప్రాప్తియోగ్యముగ చేయబడుచున్నది, అనియు నిట్లుపలువోటులందు నిషేకక్రియలయందలి యాధిక్యమునన్వయించ బడియున్నది. (బోధాయనేన) (యతో ఏతద్ధుతం) హుతము ఆహుతము వనునీమొదలగునవి సంస్కారములైయున్నవి అనియారంభించి సంస్కారములు వివాహపూర్వకముగ బోధాయనునిచేతను స్వసూత్రమందుపదేశింప బడియున్నవి. (ఆపస్తంబేన) (అథకర్మాణి) సంస్కారములు సదాచారమును పురస్కరించికొని చెప్పబడుచున్నవి. అనియారంభించి (ఉపనయనం) ఉపనయనమును జెప్పుచున్నామని ఆపస్తంబునిచేతను. (భరద్వాజ) ఇంతటితో శ్రౌతకర్మల నుపన్యసించుటయైనది. అని

భరద్వాజసత్యాషాఢాభ్యామాశ్వలాయనేన చ "ఉక్తాని వైతానికాని" ఇత్యారభ్య వైశ్వదేవపూర్వకత్వేన.

ద్రాహ్యాయణేన;— "అథాఽతో గృహ్యకర్మాణ్యుదగయనపూర్వపక్షే" ఇత్యారభ్య ఆచారాదిత్వేన.

కాత్యాయనశ్చ:— "అథాఽతో గృహ్యస్థాలీపాకానాం కర్మ" ఇత్యారభ్య ప్రతిపాదితవాన్.

నిషేకాదిసంస్కారవతాం ప్రతిజ్ఞాతం శ్రౌతక్రియత్వాదికం నిరూప్య ప్రసంగాద్బోధాయనాదిసూత్రేషు నిషేకసంస్కారపూర్వకత్వోపన్యాసో న కృత ఇతి తత్సూత్రప్రణయనప్రకారం వ్యాఖ్యాస్యతి బోధాయనేనే త్యాదినా వైఖానససూత్రేపి సంస్కారాణామష్టాదశానా ... పూర్వకత్వేనైవోపన్యాసాత్తత్సూత్రేపి నిషేకాదిత్వా ... స్య సమాధత్తే "అథ నిషేకాదిసంస్కారా"నితి సంస్కా ... దిత్వేన సంగతిముపన్యస్యతి ఆచార్యస్య యావతాం ప్ర ... స్కారాణాముపన్యాసేపి తత్త్వాం న హీయత ఇతి. నిషేకాదిసం ... నితి ప్రతిజ్ఞావాక్యం సూచితమిత్యర్థః.

యారంభించి స్మార్తకర్మలు వైశ్వదేవపూర్వకముగ భరద్వాజ సత్యాషాఢ ఆశ్వలాయనులచేతను. (ద్రాహ్యాయణేన) (అథాతో) ఇంతటగృహ్యకర్మంబు ... ము. ఉదగయనమందు శుక్లపక్షమున ననియారంభించి ఆచారమును పురస్కరించికొ ద్రాహ్యాయణునిచేతను (కాత్యాయనశ్చ) (అథాతోగృహ్య) ఇంతట గృహ్య ... స్థాలీపాకాదికర్మంబును చెప్పుచున్నామని స్థాలీపాకము నారంభించి కాత్యాయనుడు తమతమసూత్రముల నుపదేశించి యున్నారు. (అథనిషేకాది) నిషేకాదిసంస్కారములను వ్యాఖ్యానము చేయుచున్నామని యారంభించి నిషేకపూర్వకముగ శ్రీవైఖాన

“అథ నిషేకాదిసంస్కారాన్ వ్యాఖ్యాస్యామః” ఇత్యారభ్య నిషేకపూర్వకత్వేన భగవతా విఖనసా ప్రతిపాదితం,

తత్రేయం విప్రతిపత్తిః ప్రత్యవతిష్ఠతే నిషేకస్య గర్భాధానార్థసంస్కారత్వే తద్యోగ్యః కాల ఆక్షిప్యతే తత్రోక్తో నిషేకకాలస్తు న తాదృశః యతోఽయం నిషేకో వివాహచతుర్థీవ్రతాన్తే విధీయతే, వివాహస్తు కన్యాయా విహితః, న హి రజోదర్శనాదర్వాగ్వివాహః కన్యకానాం శాస్త్రేష్వనుమతః ప్రత్యుత దృష్టరజస్కాయాః కన్యాయా వివాహే తస్యాస్తద్బన్ధూనాం చ ప్రత్యవాయస్స్మర్యతే. తథా వివాహమధ్యే రజోదర్శనేఽపి దోషస్తత్పరిహారప్రకారశ్చ శాస్త్రేఽనుశిష్యతే, తథా త్రిరాత్రేఽపి కన్యాయా మైథునస్య ప్రతిషిద్ధత్వాదేవ వధూముఖేక్షణమిత్యేక, ఇత్యాతేన తాత్కాలికమైథునప్రసఙ్గాభావకథనేన నిషేకశబ్దముఖ్యార్థబాధశ్చ స్పష్టముపపాదితః. తథైవ ప్రాయశ్చిత్తసూత్రే “ఋతౌ సంగమనం నిషేకమిత్యాహు”రితి నిషేకకాలో రజోదర్శనాదర్వాగేవ వ్యాఖ్యాతః. ఇత్థం చ వివాహే చతుర్థీవ్రతాన్తసంవేశనసంస్కారస్య నిషేకశబ్దార్థత్వే రజస్వలానన్తరవివాహస్య ప్రసఙ్గస్తదన్యత్వే నిషేకసంస్కారస్యాభిమతార్థసంపాదకత్వవిరహశ్చ దుర్వారః రజస్వలానన్తరవివాహస్య చ సాధకం ప్రమాణజాతం స్ఫారముపలభ్యతే యథా:—

దక్షః:— “వివాహయేదష్టవర్షామేవం ధర్మ్మో న హీయతే” ఇతి. మనుః:— ఉత్కృష్టాయాభిరూపాయ వరాయ సదృశాయ చ, అప్రాప్తామపి తాం తస్మై కన్యాం దద్యాద్యథావిధి, కామమామరణాత్తిష్ఠేద్గృహే కన్యర్తుమత్యపి - న త్వేవైనాం ప్రయచ్ఛేత్తు గుణహీనాయ కర్హిచిత్” ఇతి, అస్య వ్యాఖ్యానే కుల్లూకభట్టః “సుమూ

సూత్రమందు మాత్రమే సంస్కారము అక్రమము నిషేకాదియను నంశమును శ్రీవిఖనసమహర్షియొక్కరు మాత్రము చెప్పియున్నారు.

పాయసమానజాతీయాయ వరాయాప్రాప్తకాలామపి కన్యాం దద్యాత్ "వివాహయేత్ దష్టవర్షామేవం ధర్మో న హీయతే" ఇతి. తదుక్తం స్మరణాదిని [illegible]:— "దేశకాలాదివైషమ్యాత్ ధర్మ్యవ్యాహానాశయే. సద్వృత్తే స్వంశజే కన్యాం బాలికామపి దాపయేత్, బాలికా యా భవేత్సా స్యాద్ గుణాఢ్యో యది లభ్యతే, కన్యాకన్యా ప్రతికాలేఽపి దేశకాల భయాన్వితః" ఇత్యాదివచనా[illegible] చనయా కాలతావివాహస్య దేశకాలభయాద్యనుక్తపరమాపద్విషయత్వం మాస్వ[illegible]. తథా కల్పతరా అపి "దత్తా సుస్తా ద్వ్యతా వృషభాం పితా [illegible] వాటి [illegible] కాలి[illegible] వర్జయేత్ ఇత్యాద్యప [illegible] నిర్ణయః. [illegible] త్రవ్యాఖ్యాను [illegible] ప్రవ [illegible] వా [illegible] ల్యాదిరోకయా రాతా [illegible] కాదిక్రీడాక్రియేత్యర్థః. ఋతుస్నాతా వా, కైచిత్తు రతిలా [illegible] భోగ్ [illegible] లింగ్యః [illegible] రే[illegible]ది" కేత్యాది [illegible] యోగస్వారస్యాత్ [illegible] త్యాగ [illegible] స్త్వముక్తం భవతి, తథా యాజ్ఞవల్క్యః:— "అనన్యపూర్వికాం కాన్తామసపిండాం యవీయసీ" మితి తద్వ్యాఖ్యానే మితాక్షరాయాం,— యవీయసీం [illegible] స్యపూర్వికాం దానేనోపభోగేన వా పురుషాన్తరాపరిగృహీతాం [illegible] న్తాం [illegible] మితి. అత్ర దానోపభోగ[illegible] భ్యమయమేవార్థో వ్యాఖ్యాతో వేదితవ్యః. తథా యవ్వమస్త్వ[illegible] మపి సంగతం. యవీయసీమిత్యధికవయా నిషిధ్యతే తేన వరాత్సమానవయస్త్వమథ తస్మాత్స్వల్పేఽపి న్యూనేనవయసా యుక్తత్వం కన్యాయాం కల్పయితుం న్యాయ్యం వేదవ్రతస్నాతస్య బ్రాహ్మణస్య వివాహయోగ్యకాలస్తు షోడశవర్షాదూర్ధ్వమేవ స్వారసతస్సంగచ్ఛతే ఇతి త[illegible] వధూనామస్మ[illegible] రజస్వలానన్తరం సంభవిష్యామతే. కించాష్టవర్షాయాస్తదూర్ధ్వ[illegible] కన్యాయాః పాణిగ్రహణాంగసకలసంస్కారసర్వాంగ[illegible] చ న ఘటతే - యథా [illegible] పస్త్వ్యపహాస్తిపత్యా

స్తంబసూత్రవ్యాఖ్యానే సుదర్శనాచార్యైః స్థాలీపాకార్థం ప్రీహ్యాదీన్
నావహన్తీతి వక్తవ్యే పత్న్యవహన్తీత్యర్థకాత్ కరాత్పత్న్యవఘాతమేవ కు
ర్యాన్న తు శ్రపణాదికమపి తదాదికం తు పత్న్య ఏవ కేచిత్తు పత్న్యా శ్రీ
గృహ్యాదవహననం పత్నీకర్తైవ తు యజమానకర్తృకం, త్యాది అనేన స్పష్ట
మవగమ్యతే సహాయాన్తరసాహిత్యేన కన్యా స్వయమేవ స్థాలీపాకా
ర్థం తండులానవహన్యాదితి తేన చ తస్యాః తత్కార్యకరణానుకూలప్రా
ర్థం వయ ఉచ్యతే. తథా కార్యాన్తరం చ విధానే సుఖానాన్నహ్మ
రమిదమాహ, యథా ప్రజాస్థాలీమితి స్థాలీమభిమృశ్య అగ్నయే జుష్టం
నిర్వపామీతి వధ్వా చరుం శ్రపయతీతి గదీయనిబన్ధనే తాంశ్చ తండు
లాన్ పరిమితాన్ ఆచార్యః యథా;—ద్వౌ ప్రసృతౌ తాన్ ద్విప్రసృతం
డులాన్ అగ్నయే జుష్టం నిర్వపామీతి స్థాల్యాం నిర్వపేత్ జీవతం
డులమస్విన్నం చరుం శ్రపయతీతి హుతశేషేణ శ్రోత్రియబ్రా
హ్మణభోజనాద్యర్థకే స్తావకం తండులానాం పాకేన విరుద్ధః ప్రసృద్వ
యతండులసంపాదనాయ తద్ద్విగుణపరిమితధాన్యావఘాతః పత్నీకర్తృక న
కదాచిదప్యష్టవర్షకన్యయా సాధ్యం భవేత్ తథైవాస్విన్నచరుపచ
నేఽపి కన్యాయాః పాకకౌశలవత్త్వమ్ ఉచ్యతే తథా వివాహదినాత్ప్ర
త్యాస్తే కల్పసూత్రకారైః సర్వైరపి మైథునం కన్యయా సహ వరస్య వి
హితం, యథా ఆపస్తంబః—"త్రిరాత్రముభయోరధశ్శయ్యా క్షార
లవణవర్జనం చ" "శేషం సమావేశనే జపేత్ ఇతి తద్భాష్యే—ఊ
ర్ధ్వం తత్ స్థాలీపాకాభ్యాం త్రిరాత్రమధశ్శయ్యా స్యాత్ న
తు ఖట్వాదౌ ఉపవిశేదపి శయ్యా ఉభయోరితి గ్రహణాత్ తథాష్టాంగ
మైథునవర్జనం బ్రహ్మచర్యం స్యాత్ శయ్యోర్వ్యోరుభయోరపి మై
థునమతిప్రయత్నేన వర్జనీయమిత్యేవ మరత్సస్య అర్థః తథైవ క్షారలవ
ణవర్జనం చ స్యాత్" "శేషమనువాకశేషం ఆకో విహారాయేత్యాదికం
సమావేశనకాలే జపేత్ సమావేశనం చ వధ్వా సహ మైథునార్థం శ

[illegible]న " ఇతి [illegible] శ్రీ[illegible]సూత్రే — "[illegible] త్రిరాత్రం [illegible]
[illegible] [illegible] ఇతి. కాత్యాయనః — "[illegible]
[illegible] సంవత్సరం న మిథునముపేయా
తాం ద్వాదశరాత్రం షడ్రాత్రం త్రిరాత్రమన్తతః" ఇతి. ఆశ్వలాయనః:-
"అక్షారలవణాశినౌ బ్రహ్మచారిణావలంకుర్వాణావధశ్శాయినౌ స్యా
తామత ఊర్ధ్వం త్రిరాత్రం ద్వాదశరాత్రం సంవత్సరం వైకఋషిర్జాయతే
ఇతి. తథా శౌనకీయే:— "అత ఊర్ధ్వం త్రిరాత్రం వా ద్వాదశాహమ
థాపి వా శక్తిం వీక్ష్య [illegible] నాచరంతౌ దంపతీ వ్రతం అక్షారల
వణాహారౌ భవేతాం భూతలే తథా శయీయాతాం సమావేశం న
[illegible] కుర్వాతాం వధూవరౌ" ఇతి [illegible] వచనానామవగాహనే బ్రాహ్మ్యాదయ
[illegible] ప్రభృతయః ఇత్థం భూతేన వచననిచయేన పాణిగ్రహణకాలేవధ్వాః
మైథునార్హత్వం, తత్కాలే తయోర్వధూవరయోర్యత్నేన బ్రహ్మచ
ర్యవ్రతానుష్ఠానం వధూవరయోః [illegible] బంధశ్చ సిద్ధస్స్యాత్. న
హి ప్రవృత్తాయాః కన్యాయాః [illegible] ఘటతే తథై
వ బ్రహ్మపురాణే:— "కృతే వివాహే శక్తౌ తు వార్షికం వ్రతమాచర్య
తే, అథ ద్వాదశాహాని త్రైరాత్రికేణ సర్వదా యాది ద్వాదశవ
ర్షా స్యాత్కన్యా రూపగుణాన్వితా ద్వాత్రింశద్వర్షప్రాప్తేన యది
షోడశవార్షికీ లబ్ధా తదా తు నాస్తవ్యా షడ్రాత్రం సంయమే న తు
వింశద్బ్దా యదా కన్యా వాస్తవ్యా త్రిరాత్రం, అత ఊర్ధ్వ
మహోరాత్రం వాస్తవ్యమితి సంయుతైః ఇతి స్పష్టమేవ కల్పసూత్రి
[illegible] వ్యాఖ్యాపి [illegible] చతుర్థీ [illegible] సహవాసస్య మైథునత్వాభావం
[illegible] తా [illegible] మహాసనర్థస్సంపద్యతే యథా
ఆశ్వలాయనః:- ప్రాగ్విజోదస్యా [illegible] నేయా [illegible] పతత్యధః వ్య
ర్థకారేణ [illegible] స్య బ్రహ్మహత్యామవాప్నుయాత్ ఇతి. యథా చ మ
నుః— "[illegible] చండాలీష్వంత్యజాతిషు సపిండాపత్యే

కాలేషు ప్రాణత్యాగో వినిగుత ఇతి. కన్యాగ[illegible]నస్య నిష్కృష్టార్థాత్
తిః సమావేశనస్య రేతస్సేక [illegible] విధానాత్తరం.

కిం చ వివాహవిధాయకాః మంత్రాస్సర్వే ప్రౌఢామేవోద్దిశ్య వధూం ప్రవృత్తాః. యథా:—"గృభ్ణామి తే సౌభగత్వాయ హస్తం మయా పత్యా జరదష్టిర్యథాసః" "మహ్యం త్వా దుర్గార్హపత్యాయ దేవాః" 'యథా స్త్రీ [illegible] ప్రియే ప్రియా" "ప్రజా మే కామస్సమృధ్యతాం" "పశవో మే కామస్సమృధ్యతాం" "యజ్ఞో మే కామస్సమృధ్యతాం, అసౌ మే కామస్సమృధ్యతాం," "దశపుత్రమవిష్యం కామయతే. ఇంద్రాపూషణావస్మిన్ లక్ష్మ్యాన్నమస్మే సంతస్సువ" "జీవపత్నీ పతిలోకే విరాజ [illegible] సుభగా సుమనస్యమానా" "యా స [illegible] విరూపా [illegible] స్యాముశేష్వః ప్రహారణ శేఫమ్" "ద్యామహం పృథివీగ్ం సామాహం ఋక్త్వం, తావేహి సంభవావ సహ రేతో దధావహై పుంసే పుత్రాయ వేత్తవై రాయస్పోషాయ సుప్రజాస్త్వాయ సువీర్యాయ" "సమ్రాజ్ఞీ శ్వశురే భవ" "సఖ్యా తే గమేయగ్ం సఖ్యాత్తే మా యోషగ్ం సఖ్యాన్మే మా యోష్ఠాః" "సం త్వా కామస్య యోక్త్రేణయు[illegible]చనా[illegible]," "ఇమామనువ [illegible] వ సుహవ్యా సుయా భవ" "[illegible] బహుపుత్రా [illegible] [illegible] ద్విక" [illegible] పితుర్భ్రాతురుభయరానుసే భవ, "[illegible] సా జీవ శరదాం శత మిత్యాదిమంత్రాణాం న్యాస్వప్ష[illegible]నయస్యాసు సర్వమోఽసంభావి కిం చ "[illegible] శోవహిత[illegible] [illegible]నాపిణమే త్యక్త[illegible] వా ధర్మ్యసీదతి స[illegible] ఇతి మనుః తద్వ్యాఖ్యా[illegible] వః పురుష [illegible]యస్యాం మనోహారిణ్యాం [illegible] హాత్ చతుర్వింశతివర్షా[illegible] గార్హస్థ్య[illegible]ఽనసాదం గచ్ఛతి [illegible] ప్రామ్నైతావతా కాలేన గృహీతవేదో భవతి త్రి భాగవయస్యాం చ కన్యాం [illegible] యోగ్యాం గృహీతవేదశ్చేవ

కుర్వాణానాం కృచ్ఛ్రస్తాత్రైవసు ప్రతి న విలంబేతేతి సత్వర ఇత్యస్యార్థః ॥
ఇతి అసితేన గాతేన ప్రోక్తస్య ప్రమాణస్యావశ్యకత్వాద్యావతా కాలేన
ధర్మాచరణానుష్ఠానోపస్థితికం భవేత్తావతా కాలేన వివాహే త్వరేత ఇ
తి తన్న్యాయ్యః త్ర్యష్టవర్షస్య వరస్య త్వష్టవర్షవయస్కయా కన్య
యా వివాహే ధర్మాచరణస్య ప్రజాగ్న్యాధానాదేరనిష్పత్తేః స్యాదేవ
దస్మాత్ యథాశక్తి తాదృశకన్యావైయర్థ్యాన్ముఖ్యా తితస్తత్రత్యముష్టపద
మేః శేషనస్య ఖాదితత్వ బాధకం వ్యాఖ్యేయమితి సర్వం సంగతం
భవతి రజోదర్శనాత్ప్రాగ్వివాహస్య ప్రశస్తత్వం గౌర్యాదినామపి
త్వాదృశవివాహే ... యత్తానమపినులభముక్తం యథాతిథ్యాయ
నః:—"పితా భర్తుః స్వపుత్రాస్తు గణయేదాదితస్తథా దానావధి
గృహేయత్వాత్త్వాలమేచ్ఛ రజోవతీం దద్యాత్తత్పృతుస ... గా ...
త్రః కన్యాపితా యత్ర తథా ఉపోష్య త్రిదినం కన్యాం త్రీన్ పిత్రా
గచ్ఛేం ... "దృష్టరజసే దత్త్వా కన్యాయే రత్నభూషణం." ఇతి.
"తాముద్వహేత్ వరశ్చాపి ... దైవాత్ ..." ఇత్యాదిభి
ర్వాక్యైః కన్యాయా జాతరజసో వివాహే తత్పిత్రోస్తస్యాస్తత్పత్యుశ్చ
నిష్కృతిర్విహితేతి స్పష్టా ఉభిహీతేతి జ్ఞాయతే. నైతావతా గౌరీం ద
దన్నాకపృష్ఠం నైకుంఠం రోహిణీం కన్యాం దదత్ బ్రహ్మలోకం
ఇత్యాదినా గౌర్యాదిదానే సముపదిష్టఫలస్య రజోదర్శనాత్తతో వివాహే
త్యాజ్యత్వాపత్తిః యతః అప్రాప్తే రజసి గౌరీ ప్రాప్తే రజసి రోహిణీ,
అవ్యంజితా భవేత్కన్యా కుచహీనా చ నగ్నికా, వ్యంజనైస్తు సము
త్పన్నైః సోమో భుంక్తేఽథ కన్యకాం, పయోధరైస్తు గంధర్వో రజసా
గ్నిః ప్రకీర్తితః. ఇత్యాది గోభిలీయసంగ్రహస్మృతివచనైర్గౌర్యాదిపరి
భాషితశబ్దాః స్పష్టం వ్యాఖ్యాతాః యథాఽంకురితకుచాయా నగ్నికా
త్వమస్ఫుటకుచాదివ్యంజనాయాః కన్యాత్వం ప్రస్ఫుటకుచాదివ్యంజనా
యాః రజోదర్శనమాత్రసాపేక్షాయాః గౌరీత్వం సంపూర్ణయౌవనలక్ష
ణలక్షితాయాః ప్రాప్తరజస్కాయా రోహిణీత్వం చేతి ఏతా యథా

[illegible]

యథం ప్రౌఢవధూసాపేక్షా స్వోద్వాహాదీనాం [illegible]
ఇతి "సోమః ప్రథమో వివిదే గన్ధర్వో వివిద ఉత్తరః, [illegible]
ష్టే పతిస్తురీయస్తే మనుష్యజాః, సోమో [illegible]
దదద్గన్ధర్వో, దదదగ్నయే, రయిం చ పుత్రాంశ్చాదా దగ్నిర్మహ్య [illegible]
శ్రుతిపర్యాలోచనయా జ్ఞాయతే [illegible] దేవానాం [illegible] భోగాన
న్తరమేవ వివాహస్య శ్రుత్యనుశిష్టత్వాత్ప్రాప్తే [illegible] సేవ [illegible]
భోగార్హత్వస్య వచనాత్సిద్ధేశ్చ వివాహ [illegible] ఋతుకాలాద [illegible]
కే వేతి నిశ్చీయతే. అయం చ రజస్వలా [illegible] యోః [illegible]
శిష్టాచారసమాయాత ఇతి చ భాంతాః [illegible] తీర్థ
యుంవరాద్యాఖ్యానకై [illegible] శ్రీ [illegible]
లీదావతీనాం ప్రభుపోషణానాం చ స్పష్టం జ్ఞాయతే. [illegible]
[illegible]వర్షాణాం అష్టమే తు భవేద్గౌరీ నవమే నగ్నికా భవేత్, దశమే క
న్యకా ప్రోక్తా ద్వాదశే వృషలీ తథా, ఇత్యాది యత్స్మృత్యుక్తయథా
శ్రుతార్థం [illegible] పూర్వాదేక [illegible] సర్వశాస్త్రస
మన్వయో [illegible] ఇత్యాది ప్రౌఢావివాహసాధకప్ర
మాణాని ప్రాచీనైస్తత్ర తత్ర [illegible] తథా ర
జోదర్శనాత్ప్రాగేవ వివాహస్య [illegible] శాస్త్రార్థ
త్వం వ్యక్తమేవ సిధ్య"తీతి.

నైష దోషః — "వచనాత్ప్రవృత్తిర్వచనాన్నివృత్తిః" 'నోప
యంధ్యాన్నిజస్వ్యాం'' ఇత్యాదిప్రబలస్మృతిసంవాదాను క్తవచనానామే
కశాఖాపత్రయన్యాయేనార్థబోధే రజోదర్శనాత్ప్రాగేవ వివాహస్య
ముఖ్యకాల ఇతి సద్వ్యవదాతం. అస్మిన్ హేతౌ శ్రీవైఖానససూ
త్రస్య నిషేకాదిసంస్కారబోధకత్వం తద్భిన్నసూత్రాణాం నైయమికర
త్వేన తద్రాహిత్యం మన్వాదిస్మృతీనాం వైఖానసశాస్త్రసముదాచారే

నిషేకపూర్వకత్వోక్తత్వాచ్చ అస్య సూత్రస్య సర్వసూత్రోత్తమత్వం తత్సూత్రోక్తధర్మానుష్ఠానేన తత్సూత్రిణాం సర్వోత్కృష్టత్వం చోపపద్యత ఇతి శ్రుతిస్మృతిపురాణాదిముఖేన ప్రతిపాదితం,

ఇతి నిరూపితః పంచమో హేతుః,

శ్రీనివాసాయ నమః,

[illegible] సర్వస్వం చేత్యాదావిశేషతరముపపాదితా వేదితవ్యాః.

ఇతి నిరూపితః పంచమో హేతుః,

శ్రీ శ్రీనివాసమఖివేదాన్తగురవే నమః,

జయత్యాత్రేయగోత్రాబ్ధి ధ్యానసౌధ ప్రియాంశుభిః

శ్రీమత్త్రిపురివాస శ్రీరామ స్సితయాం గృహీం.

నిషేకపూర్వకత్వేన నిషేకాదిగసంస్కారముల నుపదేశించియుండుటవలనని హేతువు చేతగూడ నిసూత్రము సర్వోత్తమత్వమును ఈసూత్రోక్తములగుధర్మముల ననుష్ఠించెడువారలు సర్వసూత్రానుష్ఠాతలలో నుత్తమత్వమును బొందగ సంభవించుచున్నదని యీరీతిగ శ్రుతిస్మృత్యాదిప్రమాణోపన్యాసముఖముగ ప్రతిపాదింపబడినది.

ఇట్లు శ్రీవైఖానససూత్రతాత్పర్య చింతామణియందు దశవిధహేతునిరూపణమున వైఖానససూత్రము నిషేకాదిసంస్కారముల నుపదేశించుచున్నదనియు బోధాయనాదియితరసూత్రములందట్లుపదేశింపబడలేదనియు వైఖానస శాస్త్రమందు చెప్పబడియున్న నిషేక సంస్కారమును మన్వాదులు స్వీకరించిరనియు మొదలగు నంశములతో వైఖానససూత్రము సర్వోత్కృష్టమైనదనియు తత్సూత్రోక్త ధర్మానుష్ఠాతలు సర్వోత్కృష్టత గలిగినారనియు నిరూపింపబడిన యైదవ హేతువు.

ఐదవహేతు నిరూపణము సమాప్తము.

శ్రీకోదండరామ పాకయాజి గురవే నమః.

షష్ఠ హేతుః.

అథేదానీం శ్రీవైఖానససూత్రోక్తధర్మానుష్ఠానేన సర్వే భ్యశ్శ్రైష్ఠ్యమత్వే సూత్రాంతరేష్వనుక్తం శ్రుతిసిద్ధాష్టా[illegible] సంస్కారాత్మకత్వం క్రియాబాహుల్యం చాఽస్తీతి (జ్ఞాపయి తుం?) "అష్టాదశశారీరసంస్కారాత్మకత్వా"దితి హేతుర్ని రూప్యతే, తథా హి :— (శ్రీసూత్రే.)

(షష్ఠహేతుః) నిషేకాదిసంస్కారాదిసూత్రాన్తరీయ [illegible] వివృ- నిషేకసంస్కారస్య శ్రీవైఖానససూత్ర[illegible] సూత్రోక్తసంస్కారేభ్యోఽతిరిక్త ఏవాయం [illegible] సంస్కారాన్తరే సముచ్చిత్యాఽథ సంగృహీత ఇతి [illegible] త్వా "అథేదానీ"మిత్యాదినా షష్ఠం హేతు[illegible] శ్రీవైఖాన ససూత్రోక్తధర్మానుష్ఠానేన సర్వేభ్యశ్శ్రైష్ఠ్య[illegible] శ్రీవైఖాన సూత్రిణాం సంభవతీతి జ్ఞాపయితుం సూత్రాన్తరేష్వనుక్తం శ్రుతిసిద్ధ మష్టాదశసంస్కారాత్మకత్వం క్రియాబాహుల్యం చాస్తీత్యయం హే తుర్నిరూప్యత ఇతి యోజనా. సూత్రాన్తరేష్వనుక్తిస్తు బోధాయనీనే త్యాదినోత్తరత్ర వక్ష్యతే. శ్రుతిష్వ[illegible] శ్రో[illegible] బ్రూ తే శ్రుతిసిద్ధాష్టాదశసంస్కారాత్మక[illegible] క్రియాబాహుల్యస్య
అష్టాదశసంస్కార[illegible]

(ఆరవ హేతువు) — వైఖానససూత్రమునందు నిషేక సంస్కారముపదేశింప బడుటచేనియ్యది సర్వోత్కృష్టమైనదను నైదవ హేతువును నిరూపించి యీనిషేకసం స్కారము శ్రీసూత్రమునకసాధారణమైనదను మహోద్ఘాతసంగతిచే 'అష్టాదశశారీరసం స్కారాత్మకత్వాత్' అను నారవ హేతువును నిరూపించుచున్నారు. శ్రీవైఖానస సూత్రోక్త ధర్మానుష్ఠానముచే తదనుష్ఠాతలకు సర్వశ్రేష్ఠత్వము గల్గునట్టుగ సూత్రాన్తర మందనుక్తమును శ్రుతిసిద్ధమునగు నష్టాదశసంస్కారాత్మకత్వమును అనుష్ఠేయ క్రియాబా హుల్యమును శ్రీవైఖానస సూత్రమందు కలవు. అనియిట్లనిరి శ్రీసూత్రమందు:—

"అథ నిషేకాదిసంస్కారాన్ వ్యాఖ్యాస్యామః ఋతుసంగమన గర్భాధాన పుంసవన సీమన్త విష్ణుబలి జాతకర్మోద్ధాన నా

ర్థం సిద్ధా క్రియాశాహాల్యనిష్పాద్యం ఫలవిశేషం చ క్రియావన్త ఇత్యాదినోత్తరత్ర వక్ష్యతే. (అథ నిషేకాది) నిషేక ఇతి తద్గుణసంవిజ్ఞానసమాసః, తథా చ "నిషేకః, ఋతుసంగమనం. గర్భాధానం, పుంసవనం, సీమన్తః, విష్ణుబలిః, ఇతి షడ్గర్భసంస్కారాః, జాతకర్మ, ఉద్ధానం, నామకరణం, అన్నప్రాశనం, ప్రవాసాగమనం, పిండవర్ధనం, చౌళం, ఉపనయనం, పారాయణవ్రతబన్ధవిసర్గః, ఉపాకర్మ, సమావర్తనం, పాణిగ్రహణమితి ద్వాదశ జాతసంస్కారా ఇత్యేవమష్టాదశ సంస్కారా వ్యాఖ్యాతాః. అత్ర నృసింహవాజపేయయాజీయం భాష్యం. "అథ నిషేకాది సంస్కారాన్ వ్యాఖ్యాస్యామ ఇతి. అత్రాథశబ్దో మంగలార్థః. అత్రనూత్నస్యానుష్ఠాతారోఽధ్యేతారశ్శ్రోతారశ్చాయుష్మన్తో భవేయురితి. రేతసా భార్యాయా యోనిర్నిషిచ్యతే. స సిచ్యతేఽస్మిన్నితి నిషేకః, స ఆదిః ప్రథమో యేషాం తే చ తే, సంస్కారాః. సంస్క్రియన్తే పురుషా ఏభిరితి. సంస్కారాః, "సంపరిభ్యాం కరోతౌ భూషణే" ఇతి సుడాగమః, తాన్నిషేకాదిసంస్కారాన్ వి. ఆ ఖ్యాస్యామః వి. విశేషేణ, విస్తరేణ, ఆఙభివిధ్యాఖ్యా ప్రకథనే చక్షిఙః "ఖ్యాఞాదేశే వా స్యతాసీ ఌలుటో"రితి స్య ప్రత్యయః, "అతో దీర్ఘో యఞీ"తి దీర్ఘః "తిప్తస్ఝీ"తి మస్ ప్రత్యయః ఏవం వ్యాఖ్యాస్యామ ఇతి సిద్ధం, అథ తే కిన్నామానః క్రియన్త ఇత్యత ఆహ, ఋతుసంగమనమిత్యాది ఋతౌ ఋతుకాలే సంగమ్యతే భార్యాఽనేనేత్యృతుసంగమనం, గర్భ ఆధీయతేఽనేనేతి గర్భాధానం, పుమాన్ సూయతేఽనేనేతి పుంసవనం, సీమన్తః కేశపద్ధతిః క్రియతేఽస్మిన్నస్యా ఇతి సీమన్తః, విష్ణవే బలిర్క్రియతే వైష్ణవత్వసిద్ధ్యై గర్భర

"అథ నిషేకాదీ" అనియారంభించి నిషేకము, ఋతుసంగమనము, గర్భాధానము, పుంసవనము, సీమంతము, విష్ణుబలి, జాతకర్మము, ఉద్ధానము. నామకరణము, అన్న

మకరణాన్నప్రాశన ప్రవాసాగమన పిండవర్ధన చౌలోపనయన పా
రాయణవ్రతబంధవిసర్గోపాకర్మ సమావర్తన పాణిగ్రహణానీత్య
ష్టాదశ సంస్కారాః శారీరాః" ఇతి.

తుణార్థమితి విష్ణుబలిః. జాతం ప్రతి యత్క్రియతే తస్మిం స్తజ్జాతకర్మ
సూతికాగృహం శయ్యా వోద్ధ్రియతే. త్యజ్యతే శిశుర్నేత్యుద్ధానం, నా
మాఽభిధానం క్రియతేఽస్మిన్నిత్యతి నామకరణం, అన్నం ప్రాశ్యతేఽ
నేనాస్మిన్నిత్యన్నప్రాశనం, ప్రోష్యతే ఆగమ్యతేఽనేనాస్మిన్నితి ప్ర
వాసాగమనం పిండశ్శిశోర్దేహో వర్ధతేఽస్మిన్నితి పిండవర్ధనం. చూ
డా శిఖా క్రియతేఽస్యాఽస్మిన్నితి చౌలకః, ఉప గురోస్సమీపం
నీయతే మంత్రేణాయముపనయనార్థ మిత్యుపనయనం, పారం వేద
స్యాన్తస్తస్యాయనం ప్రాప్తిస్తదర్థం వ్రతం ప్రాజాపత్యాది, తత్తత్కాం
డారంభకాలే బద్ధం తత్పరిసమాప్తౌ విసర్గః పారాయణవ్రతబన్ధవిసర్గః,
ఉపక్రియతే అనేనేత్యుపాకర్మ సమ్యగావర్తతే దారసంగ్రహార్థం
గురుకులాదితి గంధపుష్పాదిభిస్సహ వర్తత ఇతి వా సమావర్తనం, వ
ధ్వాః పాణిగృహ్యతేఽనేనాఽస్మిన్నితి పాణిగ్రహణం, తతో ద్వంద్వ
సమాసః, తాని. ఇత్యనేన ప్రకారేణాష్టాదశసంఖ్యాకా శ్శారీరసంస్కా
రార్థాస్సంస్కారాశ్శారీరా స్తత్తత్కాలే కర్తవ్యా నిత్యాశ్చ భవన్తి
ఇత్యారభ్య సోమయజ్ఞాన్తసంస్కారనిర్వచనం చోక్త్వా "ఇత్యనేన ప్ర
కారేణైత ఇమే సంస్కారాశ్చత్వారింశత్సంఖ్యాకా శ్శారీరా నిషేకా
ద్యపవర్గాన్తా భవన్తి, ఇత్యన్తేన ప్రథమం ఖండం వ్యాఖ్యాయ త
దనన్తరమత్ర విచారమాహ, "నిషేకమితి పృథక్త్వేన కిముచ్యతే? ఋ
తౌ సంగమనం నిషేకమిత్యాహు" రితి సూత్రకారవచనాదితి చేత్స
త్యం. అయం ఖల్వత్రాచార్యస్యాఽభిప్రాయః, ఋతౌ సంగమనం నిషే

ప్రాశనము, చౌళము, ఉపనయనము పారాయణవ్రతబన్ధవిసర్గము, సమావర్తనము పా
ణిగ్రహణము ననుపదునెనిమిది శారీరసంస్కారములను చెప్పుచున్నామని సూత్రకారు

కమిత్యాహురేకే, న వయమితి. తథా భవత్యస్య తంత్రం కుత్రోక్తమి
తి చేత్ — "తదేవం త్రిరాత్రం హవిష్యాశినా" ఇత్యత్రోక్తమాచార్యై
రితి బ్రూమః — ఇతరథా — అష్టాదశసంఖ్యాహానిః, తర్హి పారా
యణవ్రతబంధవిసర్గం ద్విధా కుర్మ ఇతి చేత్తదసత్ "పారాయణవ్రతా"
నీత్యేకత్వేనోపాదానాత్ తహర్వ్యాయుక్తత్వాత్ (ద్గండకే) వర్షవర్ధనం
కర్మత్వేనాఽంగీకుర్మ ఇతి చేత్తత్కృచ్ఛ్రోపపన్నం పరిగణనాయామపఠిత
త్వాత్ - "నిషేకాదాజాతకా" దితి పునర్వచనాచ్చ — తస్మాన్నిషేకా
దయష్షోడశ భవన్తీత్యాదినా సంస్కారసంఖ్యాపరిష్కారః కృతః.

అథ చతుర్థీవాసహోమాన్తే కన్యాసంగమస్యాయుక్తత్వాత్త
త్ర మంత్రతో వధ్వాలింగనం ముఖేక్షణంచ పక్షాన్తరముపన్యస్తం సూ
త్రకారైః "సుప్రజాస్త్వా" యేత్యుపగమనం "సన్నాము మన" ఇత్యాలిం
గన "మినామన్వ్రన" తేతి వధూముఖేక్షణమిత్యేక" ఇతి, తస్మిన్ పక్షే
నిషేకశబ్దముఖ్యార్థస్యబాధోఽనివార్యః అథాపి చోదనాబలాన్ముఖ్యార్థ
స్య బాధేపి సంస్కారస్యోక్తఫలకత్వమంగీకార్యమేవ భవతి, తచ్చాదృ
ష్టం ఫలం అముమేవ ప్రక్షాన్తరం మనసి కృత్వా "ఋతౌ సంగమనం,
నిషేకమిత్యాహు"రితి ప్రాయశ్చిత్తసూత్రే సూత్రకార అహ. యే తు
కన్యాగమనదోషవాదినస్తేషాం నిషేకసంస్కార ఆద్యర్తుసంగమనే సిద్ధ్య
త్యథ యే చతుర్థీవాసాన్తనిషేకసంస్కారోఽదృష్టఫలకో మంత్రమా
త్రసాధ్యో న తు క్రియానిర్వృత్తిపర ఇతి వాదినస్తేషాం చ తత్రైవ సిద్ధి
రితి నిష్కర్షః. అత ఏవ ప్రాయశ్చిత్తసూత్రేఽస్యోపన్యాసస్య స
ముచితా సంగతిః. ఋతావాద్యర్తౌ సంగమో నిషేకః తథా "సర్వా
ణ్యుపగమనాని మంత్రవన్తి భవన్తీ"తి బోధాయన వాక్యానుగ్రహా
యాప్యయమలం ప్రస్తావః, "ఋతౌ ప్రథమే హోమం జుహుయా
దృతావృతౌ సంగమనం కర్యా"దిత్యపి సూత్రమనేనైవ వ్యాఖ్యాతం భ

లవారు సూత్రారంభమందు చెప్పియున్నారు. సంస్కారములు పదునెనిమిదియే విహి
తములైయున్నవనుటకు ముండోపనిషత్తునందు ప్రమాణము చెప్పబడినది. (ముండోపనిషది

ముండోపనిషది :— 'ప్లవా హ్యేతే అదృఢా యజ్ఞరూపా అష్టాదశోక్తమవరం యేషు కర్మ ఏతచ్ఛ్రేయో యేఽభినన్దన్తి మూఢా జరామృత్యుం తే పునరేవాపియన్తి' ఇతి.

పతి. ఇత్థం చ కన్యాగమనవిధిదోషాభావేఽపి సంగమనసంస్కారయోర్భిన్నలక్ష్యయోః ప్రవృత్తిదోషశ్చ సుముఖం పరిహృతో భవతీతి సర్వమవదాతం (ముండోపనిషది) శారీరసంస్కారాణామష్టాదశత్వోపపత్త్యై శ్రుతిసంవాదమాహ ప్లవా హ్యేత ఇతి. బ్రహ్మలోకపర్యన్తసాధకానామపి కర్మణాం క్షయిష్ణుఫలతయా నింద్యత్వమనయా శ్రుత్యోచ్యతే. అనుమర్థః, ఏహ్యేహీతి తమాహుతయస్సువర్చసః సూర్యస్య రశ్మిభిర్యజమానం వహన్తిః ప్రియాం వాచమభివదన్త్యోర్చయన్త్య ఏష వః పుణ్యస్సుకృతో బ్రహ్మలోక ఇతి యా యజుషి స్వాహుతిభిర్బ్రహ్మలోకనయనాదికముక్త్వా బ్రహ్మలోకసాధకానాం కర్మణాం ప్రస్తావే ఫలాభిసంధియుతానాం నింద్యత్వం వివక్షురిదమారభతే ఇతి సంగతిః. యేషు కల్పసూత్రేషు, అవరమశ్రేష్ఠమంగభూతం గతం వా అష్టాదశోక్తమష్టాదశసంఖ్యాకేనోక్తం కర్మ సంస్కారో నిషేకాది రథ వా యేషు శ్రౌతకర్మసు అవరమంగభూతమష్టాదశోక్తం తత్సంఖ్యాకేన ప్రతిపాదితం కర్మ సంస్కారో నిషేకాదిస్మార్తః, తాని కర్మాణి తత్ప్రోక్తా యజ్ఞరూపాః శ్రౌతాని కర్మాణి చ అదృఢాః ప్లవా జీర్ణనౌకాసదృశాః, తథా సంసారార్ణవతరణసాధనాని న భవన్తీత్యర్థః, ఏతదేతత్కర్మ శ్రేయశ్శ్రేయస్సాధనం మత్వా యే మూఢా అభినన్దన్తి హృష్యన్తి తే జరామృత్యుం జరాం మృత్యుం చ పునరేవ భూయోభూయః ఽపియన్తి గచ్ఛన్తీతి (అత్ర కేచిత్) అత్ర మతాంతరాణ్యుపక్షిపతి.

కల్పసూత్రముల అష్టాదశ సంస్కారముల జెప్పునవై యున్నవి. ఇట్టి శారీరసంస్కారములను మాత్రముపదేశించునట్టి కల్పసూత్రములందు విధింపబడిన జ్యోతిష్టోమాదిక్రతువులు శిథిలములైన తెప్పలవంటివి. అనగా ఉదకమునందు పోటినావయెట్లు ప్రయోజనపడం తవై ప్రవాహమునందు ముంచుటకుపకరించినదో అట్లే యీకర్మలు సంసారతరణోపాయములు

అత్ర కేచిదేవమాహుః:— "యజ్ఞస్యర్త్విజష్షోడశ సదస్య స్సప్తదశో యజమానోఽష్టాదశ" ఇతి శ్రుతేః- "అష్టాదశోక్త మవరం కర్మయేష్వి[illegible]గ్యజమానాదయో యాగకర్తారః, తేషాం కర్మ[illegible]భవాత్ "యేషు" ఇత్య స్య (వాక్యస్య) పదస్య యేషు సత్రేష్వష్టాదశేత్యుక్తం. అవ రం కర్మ జాతకర్మాదయః స్మార్తకర్మత్వాత్. ఆత్మగుణరహితా యాగాదయః జాతకర్మాదయశ్చ, అత ఏతాః ప్లవాః సంసారో త్తారకా న భవన్తి. (తథా) గౌతమధర్మే:– "యస్య తు ఖలు

అత్ర కేచిదితి. షోడశర్త్విక్సదస్య యజమానరూపాష్టాదశ కర్త్రాశ్రిత త్వేనాష్ట షోడశర్త్విక్సదస్యయజమానాశ్రితత్వేన వోక్తం ఫలాభిసంధిమ త్తయా అశ్రేష్ఠం కర్మ యేషు యజమానేషు వర్తతే తే యజ్ఞరూపా యజ్ఞప్రధానాః పురుషా జీర్ణనౌకా ఇవ సంసారార్ణవతరణాసమర్థా ఇ త్యర్థః. తం ప్రకారం దూషయతి తన్నవదితి, ఉక్తవిధయాఽష్టాదశశబ్ద స్యాష్టాదశయజమానాశ్రితపర్యన్తార్థకల్పనం యేషు శబ్దస్య తథా స్వ యజ్ఞేశత్వదోషః, తథా యజ్ఞరూపాశబ్దస్య యజ్ఞప్రధానా ఇత్యధికార్థక ల్పనం చ దోష ఇతి తన్నకం నిస్సృతీశ భావః. అష్టాదశోక్తమవరం క

కావు. ఈ యజ్ఞయాగాదులనే శ్రేష్ఠములని యెవరుతలచుచు వాటియందు మాత్రమే అభిరుచికలిగియున్నారో వారలు పౌనఃపున్యముగ జరామరణపరీవాహమున మజ్జనో న్మజ్జనముల చేయుచున్నారు. అని చెప్పబడినది. ఈశ్రుతియందలి అష్టాదశశబ్దమునకు అష్టాదశకర్మలని గాక యజ్ఞమునందలి పదభాగ్యులు అనగా యజ్ఞమందలి ఋత్విక్కు లు పదునారుగురు, సదస్యుడు పదునేడవవాడు యజమానుడు పదునెనిమిదవవాడు అని యర్థమని కొందరనుచున్నారు. అదిసరియైనది కాదు. యేషు = యేకల్పములందు, అవరం = అపకృష్టమైన కర్మ = కర్మలు అష్టాదశ = పదునెనిమిది యని స్పష్టముగా శ్రుతియందు చెప్పబడినది. ఋత్విక్కులును యజమానుడు సదస్యుడు వనువీరలు యాగమునుచేయు వారలు అనగా కర్తలుగాని వారలుకర్మయెంతమాత్రము కాదు 'యేషు' అనుపదమునకు యేసూత్రములందనియే యర్థము. అవరకర్మయనగా జాతకర్మాదులు, ఇట్టి ఆత్మగుణర హితమైన యాగాదులును వాటి తెప్పలైయున్నవి, ఇవన్నియుసంసారోత్తారకములుగావు

చత్వారింశత్సంస్కారా న చాఽష్టావాత్మగుణా న స బ్రహ్మణ
స్సాయుజ్యం సాలోక్యం చ గచ్ఛతి. యస్య ఖలు చత్వారింశ
త్సంస్కారాణా మేకదేశోఽప్యష్టావాత్మగుణా అథ స బ్రహ్మ
ణస్సాయుజ్యం సాలోక్యం చ గచ్ఛతి గచ్ఛ"తీతి. అష్టావాత్మగుణాః,
దయా సమస్తభూతేషు క్షాన్తిరనసూయా శౌచ మనాయాసో
మంగల్య మకార్పణ్య మస్పృహేతి తల్లక్షణాన్తు "అబన్ధౌ బం
ధువర్గే వా మిత్రే ద్వేష్టరి వా తథా, ఆపన్నే రక్షణం యత్తు
దయైషా సంప్రకీర్తితా, బాహ్యే వాఽభ్యంతరే వాఽపి దుఃఖ
ఉత్పాదితే పరైః, న ప్రకుప్యతి నో హన్తి సా క్షమా పరికీర్తి

ర్తేతి, యేష్వితి చ పూర్వోక్తనయేన స్వారసతయా సమన్వేతి" ఋత్వి
గ్యజమానాదయో యాగకర్తార ఇత్యాది ఇయం సోపాలంభోక్తిః. ఏ
తేషాం స్మార్తశ్రౌతకర్మణాం కల్పసూత్రాణ్యేవాకర ఇతి ప్రదర్శయి
తుం తత్రాత్మగుణరహితానాం యాగాదీనా మపరత్వం ప్రదర్శయి
తుం చాహ గౌతమధర్మ ఇత్యాది (గౌతమధర్మే) కల్పసూత్రేష్వేవ
కర్మణాం శ్రౌతానాం చ స్మార్తానాం పూర్ణ ఉపదేశః, అష్టాదశో
క్తమిత్యుపలక్షణం, అష్టాదశోక్తమిత్యుక్తిస్తు వైఖానససూత్రస్యాది
త్వాత్తస్యోక్తత్వాచ్చ తత్పరామర్శార్థం యుక్తా ఆత్మగుణరహితా
యాగాదయ ఇతి గౌతమీయం మతం. (అష్టాదశ స్మృత్యుక్తాని) అ

ఇత్యేతే (గౌతమధర్మే) గౌతమధర్మసూత్రమం :— ఎవనికి నలువదిసంస్కారములు
పూర్ణముగ గల్గియు యెనిమిది ఆత్మగుణములు లేకుండునో వాడు బ్రహ్మసాయుజ్యము
నుగాని సాలోక్యమునుగాని పొందడు ఎవనికి చత్వారింశత్సంస్కారములలో నొక్క
టైననువుండి యెనిమిది ఆత్మగుణములున్నయెడల ఆతడు బ్రహ్మసాయుజ్యమును సాలో
క్యమును పొందగలడు అని చెప్పబడినది, ఆత్మగుణములెనిమిది ౧ గర్భాధానము, పుంసు
వనము, సీమంతోన్నయనము, జాతకర్మ, నామకరణము, అన్నప్రాశనము, చౌళ
ము, ఉపనయనము, నాలుగు వేదవ్రతములు (మహానామ్నీవ్రతము మహావ్రతము ఉప
నిషద్వ్రతము, గోదానవ్రతము) సమావర్తనము వివాహము, దేవయజ్ఞము పిత్రుయజ్ఞము
మనుష్యయజ్ఞము-భూతయజ్ఞము (బ్రహ్మయజ్ఞము) పంచమహాయజ్ఞములు సప్తపాకయ

తా, సగుణాన్ (నిర్గుణాన్) గుణినో హన్తి స్తౌతి మందగుణా
నపి, నాన్యదోషేషు రమతే సాఽనసూయా ప్రకీర్తితా, అభ
క్ష్యపరిహారశ్చ సంసర్గశ్చాఽప్యనిందితైః, స్వధర్మే చ వ్యవస్థా
నం శౌచమేతదుదాహృతం. శరీరం పీడ్యతే యేన సుశుభేనా
ఽపి కర్మణా, అత్యంతం తన్న కర్తవ్యమనాయాస స్స ఉచ్యతే,
ప్రశస్తాచరణం నిత్యమప్రశస్తవివర్జనం, ఏతద్ధి మంగలం ప్రోక్త

ష్టాదశోక్తశబ్దార్థవిచారే పక్షాన్తరముపన్యస్యత్యష్టాదశేత్యాదినా, అ
ష్టాదశేతి స్మృతిఃపర మష్టాదశ స్మృతయ ఇతి తాసు స్మృతిషూక్తము
త ఏవాపరం కర్మ యేషు పురుషేష్వథ వా యేషు శ్రౌతకర్మస్వాగ
భూతత్వేనాపరం కర్మ స్మార్తం తథా శ్రౌతకర్మాణి యజ్ఞాశ్చ జ్ఞేష్ట
వా ఇత్యర్థ ఇతి. తదన్యసత్తే విశిష్య తత్రానుక్తత్వాత్తాదృశార్థో న ల

జ్ఞములు (అష్టక పార్వణము మాసిశ్రాద్ధము శ్రావణి ఆగ్రహాయణీ చైత్రి ఆశ్వయుజి) సప్తహవిర్యజ్ఞములు అగ్న్యాధేయము అగ్నిహోత్రము దర్శపూర్ణమాసలు ఆగ్రయణము చాతుర్మాస్యలు నిరూఢపశుబంధము సౌత్రామణి) సప్తసోమయజ్ఞములు (అగ్నిష్టోమము అత్యగ్నిష్టోమము ఉక్థ్యము షోడశి వాజపేయము అతిరాత్రము అప్తోర్యామము) ననునివి నలువది సంస్కారములు సర్వభూతములందు దయ క్షాన్తి అనసూయ శౌచము అనాయాసము మంగళము అకార్పణ్యము అస్పృహ అనునవియెనిమిది ఆత్మగుణములు. దయాదుల లక్షణము:— బంధువునందుగాని బంధువుకానివానియందుగాని మిత్రునియందుగాని శత్రువునందుగాని ఆపన్నుడై యుండగా రక్షించుట యనునదియే దయ యనబడును బాహ్యముగ గాని ఆధ్యాత్మముగ గాని యితరులచే దుఃఖముగలుగ జేయబడినపుడు వారలయందు కోపించుటయు ప్రతీకారమునకై తిరిగి వారల హింసించుటయులేక ఓర్చుటయే క్షాన్తి యనబడును గుణవంతులైనను నిర్గుణులైనను యెదుటివాని మార్గమున కభ్యంతరము గలుగజేయక దానినే అవలంబించుటయు మందగుణముగల వాని నైతము పోషించుటయు పరదోషము నెంతమాత్రము రంధ్రాన్వేషణబుద్ధితో వెతుకకుండుటయు అనసూయయనబడును. అభక్ష్యములను పరిహరించుటయు అభోజ్యులను గలియక పంక్తిపావనులను సత్పురుషులతో సంసర్గము చేయుటయు స్వధర్మమందే ఆసక్తిగలిగి యనుష్ఠించుటయు ననునివి శౌచమనబడును. ఏకార్యము నాచరించినచో శరీరము క్లేశపడుచున్నదో అట్టి కార్యమును యెంతమాత్రము చేయకుండుట

మృషిభిస్తత్త్వదర్శిభిః. స్తోకాదపి ప్రదాతవ్యమదీనేనాఽన్తరాత్మనా, అహన్యహని యత్కించిదకార్పణ్యం తదుచ్యతే, యథోత్పన్నేషు సంతోషః కర్తవ్యశ్చార్గతైర్ధనైః, పరార్థాన్నాఽభిభాషేత సాస్పృహా పరికీర్తితా" ఇతి. ప్రసంగాదిదముక్తం (ప్రకృతమనుసరామః.)

అష్టాదశస్మృత్యుక్తాని పురాణేషూక్తానీతి చేత్ - తదసత్, స్మృతిపురాణాదిషు చ అష్టాదశోక్తమవరం కర్మేతి విశేష్యాఽ

భ్యతే. అష్టాదశపురాణేషు స్మృతిషు చోక్తస్మార్తశ్రౌతకర్మణామేవ పర్యుదాసో న పర్యాప్తః, తత్రోక్తయోగాదీనామపి జ్ఞానసాధనత్వస్య సిద్ధత్వాత్ దేశదేశపర్యుదాసో న న్యాయ్య ఇతి తాదృగర్థకల్పనం న యుజ్యత ఇతి భావః. అథ యోగాదీనామపవర్గసాధకత్వే శ్రౌతస్మార్తకర్మత్వ్యపలక్షణత్వే వా విశిష్యాయుక్తిరేవ దోష ఇతి జ్ఞేయం. విశిష్యానుక్తౌ స్వరసతస్తదేకప్రధానతయా ప్రవృత్తాః కల్పసూత్రగ్రంథాపవాదపతిష్ఠన్త ఇతి తత్రాగమనం చ విద్యతే, యోగాదయో మార్గాణాన్నా

అనాయాసముగ లభించుచున్నది. అవిహితములగు ప్రశస్తకర్మలజేయకుండ శాస్త్రవిహితకర్మలనే అందును శుభములనే జేయుచుండుటయే మంగలమని తత్త్వదర్శులగు మునులచే జెప్పబడుచున్నది. ... సంకల్పముచే ప్రతిదినము యథాశక్తిగ అర్థిజనములను నిరాశజేయక ... నీయుటయే అకార్పణ్యమనబడుచున్నది ... ములందు గాఢానురాగముంచక యథాలాభ సంతుష్టిజెందుచు తనుంతటు ... సంపదలను స్వాగతముసేయుచు పరధనమునందాసగలుగ ... యస్పృహయనబడును, అని యాత్మగుణలక్షణములు చెప్పబడినవి, ఈయంశము ప్రస్తావవశమున జెప్పబడినది. గనుక ప్రకృతమును బోధము. (అష్టాదశ) యజ్ఞపదవాచ్యములు ... యని శ్రుతియందలి యష్టాదశోక్తమను ... దోషమాపాదింపబడిన అట్టిమతి యొక పూర్వపక్షము చేయుచున్నారు. అష్టాదశోక్తశబ్దమునకు అష్టాదశపురాణోక్తములనిగాని అష్టాదశస్మృత్యుక్తములనిగాని చెప్పగూడునన్న నదియు ఉచితముకాదు. అష్టాదశస్మృతులయందు పురాణములయందనిగాని స్మృతులు పురాణములయందు చెప్పబడిన అష్టాదశ అవరకర్మలనిగాని వివరముగా శ్రుతియందు చెప్పబడలేదు, అష్టాదశోక్తమవరంకర్మ యనినిర్విశేషముగ జెప్పబడుటచే పైయర్థము దీనినెంతమాత్రము వలను

ముక్తత్వాత్. అష్టాదశోక్తమవరం కర్మ యేష్వితి సామాన్యే నోక్తత్వాత్ తత్ర తత్రోక్తానాం యాగాదీనా మపవర్గప్రాపకత్వాభావాత్. పునరపి జరామృత్యు ప్రాపకత్వాచ్చ స్మృతి పురాణేషూక్తానీతి వక్తుమయుక్తం.

కిం చ, పాద్మే పురాణే:— "వైష్ణవం నారదీయం చ తథా భాగవతం శుభం గారుడం చ తథా పాద్మం వారాహం శుభదర్శనే, సాత్త్వికాని పురాణాని విజ్ఞేయాని చ షట్ పృథక్, బ్రహ్మాండం బ్రహ్మవైవర్తం మార్కండేయం తథైవ చ, భవిష్యద్వామనం బ్రాహ్మం రాజసాని చ షడ్విధాః, మాత్స్యం కౌర్మం తథా లైంగం శైవం స్కాందం తథైవ చ, ఆగ్నేయం చ షడేతాని తామసాని నిబోధ మే, మాత్స్యే:— "సంకీ

తూ దవ. వః ణసాధనానిన భవన్తి॥ తావన్మాత్రవిశ్రాన్తా తేషాం జరామృత్యుప్రాపకత్వం యుక్తం అత తేషాం పరంపరాసాధనత్వేన శాపితుత్వం. (కిం చ పాద్మే పురాణే) పురాణానాం స్మృతీనాం చ తత్రాప్యయో దోషవిశేషం ప్రదర్శయితుం తేషాం సాత్త్వికాదిభేదేన త్రైవిధ్యం ఫలభేదేన చ. పురాణానుక్రమం వైష్ణవం నారదీయం చేత్యాదినా (అష్టాదశ పురాణాదిష్వ) అష్టాదశ పురాణాదిషూక్తం భగవదారాధనాదికర్మ

పడను. అట్లు అంగీకరించి స్మృతిపురాణాదులందు చెప్పబడిన అవరసంఖ్యాకములను గ్రహించినను ఈ యవరసంఖ్యాకర్మలలో. అందు చెప్పబడిన యోగాదులకు మోక్ష ప్రాపకత్వము లేకుండుటచేతను తిప్పిత్రిప్పి జరామృత్యుపరంపరలచే బడిపోవలసివచ్చుటచేతను స్మృతిపురాణాదులయందు చెప్పబడిన యష్టాదశకర్మలని చెప్పుటకు అవకాశములేదు. (కిం చ. పాద్మే పురాణే) మఱియు పాద్మపురాణమందు వైష్ణవము, నారదీయము, భాగవతము, గారుడము, పాద్మము, వరాహము, ననునీయారును ఓ శుభదర్శనీ ప్రత్యేకముగ సాత్త్విక పురాణములని చెప్పబడుచున్నవి. బ్రహ్మాండము, బ్రహ్మవైవర్తము, మార్కండేయము, భవిష్యత్తు, వామనము, బ్రాహ్మము. ననునీయారును రాజసపురాణములనబడును. మాత్స్యము, కౌర్మము, లైంగము, శైవము, స్కాందము, ఆగ్నేయము ననునివి యారును తామసపురాణములనబడుచున్నవి. అనియు (మాత్స్యే) మత్స్యపురాణమందు:—సంకీర్ణములు తామసములు రాజసములు సాత్త్విక

ర్ణా స్తామసాశ్చైవ రాజసాస్సాత్త్వికా స్తథా, కల్పా శ్చతుర్వి
ధాః ప్రోక్తా బ్రహ్మణో దివసాశ్చ తే? యస్మిన్ కల్పే తు
యత్ప్రోక్తం పురాణం బ్రహ్మణా పురా తస్య తస్య తు
మాహాత్మ్యం తత్స్వరూపేణ వర్ణ్యతే, సంకీర్ణేషు సరస్వ
త్యాః పితౄణాం చ నిగద్యతే, అగ్నేశ్శివస్య మాహాత్మ్యం
తామసేషు ప్రకీర్త్యతే, రాజసేషు తు మాహాత్మ్యమధికం బ్ర
హ్మణో విదుః, సాత్త్వికేష్వథ కల్పేషు మాహాత్మ్యమధికం హరేః
తేష్వేవ యోగసంసిద్ధా గమిష్యన్తి పరాం గతిం, పాద్మే:—

హిత్వా సర్వమన్యచ్ఛ్రౌతం స్మార్తం చ కర్మ జీర్ణప్లవనప్రాయః ఇతి వా
ప్రత్యగ్రంథః సర్వమపి కర్మ జీర్ణప్లవప్రాయమితి హి శ్రూయతే. తచ్చ
విరుద్ధం పురాణేషు సాత్త్వికేషు విష్ణుపారమ్యస్య తదారాధనస్య చ ప్ర
తిపాదనాత్తదారాధనస్యాపి జరామృత్యుప్రాపకత్వే హాస్యతాపత్తి

ములు అని బ్రహ్మయొక్క ఆయుస్సునందు నాల్గుకల్పములు జరుగుచుండును. యేకల్ప
మందు పూర్వకాలమున బ్రహ్మచేయేపురాణము చెప్పబడినదో ఆయాపురాణముయొక్క
మాహాత్మ్యము ఆయాతీరునముంచును సంకీర్ణకల్పములందు జెప్పబడిన సంకీర్ణపురాణము
లందు సరస్వతీదేవియొక్కయు పితృదేవతలయొక్కయు మాహాత్మ్యము వర్ణింపబడును
తామసకల్పములందు జెప్పబడిన తామసపురాణములందు అగ్నిదేవునియొక్కయు శివుని
యొక్కయు మాహాత్మ్యము వర్ణింపబడును ఇట్లే రాజసకల్పములందు జెప్పబడిన రాజస
పురాణములందు బ్రహ్మయొక్క మహిమాతిశయంబును సాత్త్వికకల్పమునందు జెప్పబ
డినసాత్త్వికపురాణములందు శ్రీమన్నారాయణునియొక్క కల్యాణగుణమహిమానువర్ణ
నాదులును చేయబడుచున్నవి ఈకాలమందే ఈగ్రంథములందే ఈదేవునియందే యోగ
సంసిద్ధులగు మహనీయులు పరమపదప్రాప్తిని బడయుచున్నారు. అనిచెప్పబడినది.
(పాద్మే) పాద్మమందు:—వాసిష్ఠము హారీతము వ్యాసము పారాశరము భారద్వాజము
కాశ్యపీయము అనునీయారుస్మృతులును సాత్త్వికస్మృతులనబడును మానవము యాజ్ఞవ

"వాసిష్ఠం చైవ హారీతం వ్యాసం పారాశరం తథా, భారద్వాజం కాశ్యపీయం స్మృతిషట్కం తు సాత్త్వికం. మానవం యాజ్ఞవల్క్యం చ ఆత్రేయం దాక్ష్యమేవ చ కాత్యాయనం వైష్ణవం చ స్మృతిషట్కం తు రాజసం గౌతమం బార్హస్పత్యం చ సాంవర్తం చ యమస్మృతిః, శాంఖమౌశనసం చైవ స్మృతిషట్కం తు తామసం" ఇతి. (తథా) "సాత్త్వికా మోక్షదా జ్ఞేయా రాజసా స్వర్గదా స్మృతా. తథైవ తామసా దేవి నిరయప్రాప్తిహేతవ" ఇతి.

అష్టాదశపురాణాదిషు భగవదారాధనాదికం వినేతి విశిష్య ఉనుక్తత్వాత్. సామాన్యేనోక్తత్వాచ్చ ఆరాధకస్యాపి పునరపి

దుర్వారా భగవదారాధకస్యాపి సంసారోక్తిస్తదా విరుద్ధా అతస్తథా న వక్తుం శక్యతే, కిం చ పురాణోక్తసకలకర్మణాం పరిత్యాజ్యత్వాపత్త్యా స్వర్గమోక్షనిరయఫలకత్వేన త్రిధా సమ్మతానాం తేషాం భేదోపాధిపరిహాణాద్దోషాపత్తిరపి సంభవతి. అతోఽష్టాదశేష్వష్టాదశ శారీ

ల్క్యము ఆత్రేయము దాక్ష్యము కాత్యాయనము వైష్ణవము ననునీయారుస్మృతులును రాజసములనఁబడును గౌతమము బార్హస్పత్యము సాంవర్తము యమస్మృతి శాంఖము ఔశనసము ననునీయారును తామసస్మృతులనఁబడును. అని స్మృతిత్రైవిధ్యము చెప్పబడినది. ఇట్లే స్మృతిసముదాయము సాత్త్వికములు మోక్షము నిచ్చుననియు రాజసములు స్వర్గమునిచ్చుననియు తామసములు నిరయప్రాప్తిహేతువులనియు పరస్పరవైలక్షణ్యము కూడ చెప్పబడినది. అష్టాదశపురాణములలో కొన్నిటియందు భగవదారాధనము పన్యసింపబడియుండుటచే అష్టాదశపురాణోక్తములగు కర్మలన్నియు ప్రవర్గ[illegible]ప్రదములుగావని యనకూడదు. అష్టాదశపురాణములందు భగవదారాధనము గాక తక్కిన కర్మలన్నియు అన్యథాసిద్ధములైన ఫలములను చెప్పుచు సామాన్యముగనె చూపించుటచే సర్వత్రోన్ముఖవ్యాప్తిగల్గిన శ్రుతి[illegible]నన[illegible]ముండదు. అట్లు భగవదారాధనమునుగూడ అవరకర్మగా చూపించినయెడల ఆరాధకునకుగూడ జరామరణప్రాప్తి యేర్పడుచున్నది. ఇయ్యది యే ప్రమాణవిరుద్ధము కావున అష్టాదశపురాణములందు చెప్పబడిన అవరకర్మలని వ్యాఖ్యానముతో యీ శ్రుతిని సమన్వయింపగూడదు. అష్టాదశోక్తములని స్మృతిప్రకారణ

జన్మమృత్యూ సంభవతః అతః "అష్టాదశపు[illegible]ణా [illegible]మహా[illegible]" ఇతి
వక్తుం న శక్యతే. స్వర్గమోక్షనిరయాణాం [illegible] ఉంగీ[illegible] సా[illegible]
అత శ్రీవైఖానససూత్రోక్తా అష్టాదశ శారీరసంస్కారా ఏవే
త్యవగంతవ్యాః.

బోధాయనసూత్రే సంస్కారసంఖ్యా [illegible].

ఆపస్తంబాదీనామపి పంచ మహా[illegible] [illegible]హోమ
స్య చ పాకయజ్ఞత్వేనాఽఙ్గీకారాత్, [illegible]తే షోడశ సంస్కారా

రసంస్కా[illegible] [illegible] సంస్కారాః శ్రీవైఖానససూ[illegible] [illegible]దిత్వా
ఇతి సర్వ[illegible] సప్తరాపకేణ[illegible] చ యుజ్యతే. (బోధాయనసూ
త్రే) శ్రీవైఖానససూ[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
య సూత్రాస్తరో[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
తత్ర శారీరసంస్కారా న పరిగణితాః స్త్రీణాం సం[illegible] [illegible]
తు యథో[illegible] [illegible] సంస్కారాః [illegible]
[illegible] అకృతాయామపి సంఖ్యాయాం సంస్కారా అష్టావశ
న విహితాః (ఆపస్తంబాదీనామపి) వివిచ్యేతి నామనిర్దేశేనోక్తాః.
(అపరసంస్కారప్రతిపాదనాఽభావాచ్చ) ప్రాయోవాదోఽయం అపర
సంస్కారస్యోక్తిరనుక్తిర్వాఽ కించిత్కరా ఏకవింశతియజ్ఞేషు వివా

ముగ నర్థము జేసినచో వీటికి పరస్పరము చెప్పబడిన ఫలభేదము పాటించక స్వర్గమో
క్ష నిరయములను మూటిని ఏకాకారముగ జేసినట్లగును కావున ప్రీతియందలి య
ష్టాదశ శబ్దమును శ్రీవైఖానససూత్రమందు చెప్పబడిన యష్టాదశశారీరకర్మలనియే యర్థ
ము చెప్పబడియున్నది. (బోధాయనసూత్రే) బోధాయనసూత్రమందుగూడ నష్టాద
శసంస్కారములు చెప్పబడినవని తలచకూడదు. బోధాయనునిచే సూత్రమందెచ్చటగూ
డ సంస్కారసంఖ్యయే చెప్పబడియుండలేదు. (ఆపస్తంబాదీనామపి) ఆపస్తంబాదు
లయొక్క పక్షమునగూడనంతియే పంచమహాయజ్ఞములు నిత్యహోమము ననునివి
యాపస్తంబాదులచే పాకయజ్ఞములుగా బరిగణింపబడుటవలనను ఈ యీ సంస్కార

